13CTR1:13CTR1.qxd 7/12/2026 11:20 PM Page 1



తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## మణికంఠేశ్వరాలయంలో ప్రదోషకాల పూజ

కాణిపాకం, జూలై 12 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగ దాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో ఆదివారం ప్రదోషకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలా ఆలయంలో త్రయోదశి రోజున ప్రదోష కాల సమయంలో మణికంఠేశ్వరా లయంలో ప్రదోషకాల పూజలను నిర్వహిస్తు న్నారు. ఈమేరకు ఆదివాకం సాయంత్రం ఆలయంలో ప్రదోష కాలమందు ఆలయ అర్చకులు, వేదపండితులు మం త్రోచ్చారణ నడుమ స్వామివారి మూల విరాట్‌తో పాటు స్వామివారి వాహనం నందికి ఏకకా లంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతర ం అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు, వేదపండితులు, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

## రైల్వే క్యారేజ్ రిపేర్ షాప్ ప్రాంగణంలో
# ఎగసిపడుతున్న అగ్నికీలలు

**5 ఫైరింజన్లకు అదుపు కాని మంటలు....**
**భయాందోళనలో చుట్టుపక్కల ప్రజలు...**





రేణిగుంట జూలై 12 ప్రభాతవార్త

రేణిగుంట రైల్వే క్యారేజ్ రిపేర్ షాప్ (సి ఆర్ యస్) ప్రాంగణంలో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం జరిగింది. అగ్ని కీలలు ఎగసిపడుతూ చుట్టుపక్కల ప్రాంతాలంతా నల్లటి పొగలు వ్యాపించి ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. పొగవల్ల ఆ పరిసర ప్రాంతాల్లో కొంతమంది ఊపిరి ఆడడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. మంటలు అంతకంతకు ఎగిసిపడుతూ 5 ఫైరింజన్లు ఏకధాటిన మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. రాత్రి వరకు మండుతూనే ఉన్నాయి. అదనంగా మరో రెండు ఫైర్ ఇంజన్లను రప్పించే ప్రయత్నాల్లో అధికారులు ఉన్నారు. ప్రమాదం జరగడానికి కారణాలు పూర్తిస్థాయిలో తెలియడం లేదు. కొంతమంది సిగరెట్ తాగి వర్క్ షాప్ ప్రాంగణంలో నిల్వ ఉన్న స్క్రాప్ పై విసిరి ఉంటారని, లేదా లోపల చెత్త తగలబెట్టడం వల్ల ప్రమాదం సంభవించి ఉంటుందని రకరకాలుగా అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అగ్నికీలలు సి ఆర్ ఎస్ ప్రాంగణాన్ని దాటి ప్రహరీ గోడ బయట ఉన్న చెట్ల వరకు అగ్నికీలలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి రేణిగుంట తహసిల్దార్ శ్రవణ్ కుమార్ వచ్చి పరిస్థితులను సమీక్షి ం చారు. రేణిగుంట అర్బన్ ఎస్సై ధర్మారెడ్డి సంఘటన స్థలం చేరుకొని తమ సిబ్బందితో ప్రజ లను మంటల వద్దకు వెళ్ళనివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంత విలువైన స్క్రాప్ కాలిందన్న వివరాలు బయటకురాలేదు. పెద్ద మొత్తంలో స్క్రాప్ కాలి బూడిదైందని తెలుస్తోంది.

## 2047 విజన్‌లో రూపురేఖలు మారనున్న
# తిరుమల ఆర్టీసి బస్టాండ్లు !





ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

తిరుమలక్షేత్రాన్ని మరింతగా ప్రణాళికా బద్ధమైన అభివృద్ధిచేయడంలో భాగంగా యాత్రికుల సౌలభ్యం కోసం తిరుమల-తిరుపతి మధ్య నడిచే ఆర్టీసిబస్సులకోసం నిర్వహిస్తున్న రెండు ప్రధాన బస్టాండ్‌లు రూపురేఖలు కూడా మారనున్నాయి. తిరుమలలో కొన్ని దశాబ్ధాల క్రిందటే ఆర్టీసి చిన్నబస్సులు ఘాట్‌లో నడుపుతున్న సమయంలోనే జిఎన్‌సి టోల్‌గేట్ దాటిన తరువాత అంజనాద్రినగర్‌లో బాలాజీ (వేంకటేశ్వరస్వామి పేరుతో)బస్టాండును నిర్మించారు. అప్పటి అవసరాలకు తగ్గట్లు ఈ బస్టాండులో యాభై వరకు బస్సులు ఆగేందుకు వీలుంది. మూడునాలుగుదశాబ్ధాల క్రిందట వరకు రోజుకు 20వేలమంది వరకు భక్తులు బస్సుల్లో తిరుమలకు చేరుకునేవారని తెలుస్తోంది. దీన్నిబట్టి అప్పటి అవసరాలకు తగ్గట్లు 30వరకు చిన్నపాటి ఆర్టీసి బస్సులు ఘాట్‌లో సులభంగా ప్రయాణించేలా బాలాజీబస్టాండునే నిర్వహిస్తూ వచ్చారు. ఆ తరువాత తిరుమలకు చేరుకునే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో రద్దీకి తగ్గట్లు కొండపైనే ఆలయానికి ఎదురుగా సమీపంలో రాంభగీచా బస్టాండును తాత్కాలికంగా నిర్మించారు. ఇక్కడ బస్సులన్నీ ఉన్న అరకొర విశాలమైన స్థలంలోనే ఆపేవారు. ఇలా ఇప్పుడు రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వీరిలో 50వేలమంది వరకు భక్తులు ప్రతిరోజూ ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ఇక టిటిడి ఉద్యోగులు, సిబ్బంది కూడా ఆర్టీసిబస్సులపైనే ఆధారపడుతున్నారు. రోజుకు 450వరకు బస్సులు తిరుమల-తిరుపతి మధ్య నడుస్తున్నాయి. ఇంకా విద్యుత్‌తో నడిచే బస్సులు 70వరకు ఉన్నాయి. పెరిగిన భక్తుల సంఖ్యకు తగ్గట్లు ఆర్టీసిబస్సులు పెరిగాయి. ఇప్పుడు వస్తున్న బస్సులు బాలాజీ బస్టాండు, రాంభగీచా బస్టాండుల్లో ఆపేందుకు స్థలం సరిపోవడం లేదు. రెండేళ్ళ క్రిందట బాలాజీబస్టాండ్‌ను కొంతవరకు మార్పుచేసి అభివృద్ధి పనులు చేపట్టారు. యాత్రికులు వేచివుండేందుకు సులభంగా ఇనుప కుర్చీలు వేయించారు. బస్టాండు ప్రాంగణాన్ని టైల్స్‌తో అలంకరించారు. ఇలా మార్పులు చేసినా ఇప్పుడు తిరుమల విజన్ -2047లో భాగంగా కొండపై ఉన్న రెండు ఆర్టీసి బస్టాండ్‌లను ఆధునీకరించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ బస్టాండ్‌లను పడగొట్టి ఆ స్థానాల్లో అధునాతన కొత్త బస్టాండ్‌లు విజన్‌లోనే నిర్మించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. తిరుమల-తిరుపతి మధ్య డీజిల్‌తో నడిచే బస్సులు 450వరకు , విద్యుత్‌తో నడిచే బస్సులు 50వరకు ఘాట్‌లో ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. బస్సుల సంఖ్య ఎక్కువవడంతో తిరుమలలో బస్సులకు బస్టాండు సమస్య ఎదురవుతోంది. ప్రతి నిమిషానికి ఓ బస్సు కొండపైకి వస్తుండటంతో భక్తులను బస్టాండుకు చేర్చడంలో కొన్ని సందర్భాల్లో వంద,రెండవందల అడుగుల దూరంలోనే బస్సులు ఆగిపోతున్నాయి. తిరుమల డిపోతోబాటు చిత్తూరు జిల్లాలోని పుత్తూరు, పుంగనూరు,చిత్తూరు,మదనపల్లి,కుప్పం,శ్రీకాళహస్తి,సత్యవేదు,గూడూరు,నెల్లూరు డిపోలకు చెందిన బస్సులు తిరుమల ప్రధాన బాలాజీబస్టాండుకు చేరుతున్నాయి. తిరుపతి డిపోతోబాటు అలిపిరి, మంగళం డిపోలకు చెందిన ఆర్టీసి బస్సులు ,ఎలక్ట్రిక్ బస్సులు గోవిందుని ఆలయానికి సమీపంలోని రాంభగీచా బస్టాండు వరకు వస్తుంటాయి. దీంతో ఆర్టీసి బస్టాండు,రైల్వేస్టేషన్,అలిపిరి వద్ద నుంచి భక్తులు ఈ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు.

## నాగలాపురం వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణలో
# అగ్ని ప్రమాదం

**న 6 బైక్‌లు దగ్ధం**
**న పోలీసుల అప్రమత్తతో తప్పిన పెను ప్రమాదం**





అగ్నికి ఆహుతైన ద్విచక్రవాహనాలు, మంటలను అదుపు చేస్తున్న పోలీసులు

నాగలాపురం, జూలై 12 ప్రభాతవార్త:

నాగలాపురం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వెనుక భాగంలో ఉన్న వ్యవసాయ శాఖ(అగ్రికల్చర్) కార్యాలయ ఆవరణలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదం కలకలం రేపింది. వివిధ కేసులకు సంబంధించి పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలను ఈ ఆవరణలో పార్కింగ్ చేసి ఉంచారు. ఆదివారం సెలవు రోజు కావడంతో కార్యాలయ ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచదారాన్ని శుభ్రం చేసిన అనంతరం వ్యర్థాలను కాల్చే క్రమంలో సమీపంలో నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలకు వ్యాపించినట్లు సమాచారం. మంటలు ఒక్కసారిగా చెలరేడంతో అక్కడ నిలిపి ఉంచిన వాహనాల్లో ఆరు ద్విచక్రవాహనాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దట్టమైన పొగలు, ఎగిసిపడిన మంటలను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ సునీల్, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక ప్రజల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అలాగే మంటలు ఇతర వాహనాలకు వ్యాపించకుండా వెంటనే అక్కడ ఉన్న మిగతా ద్విచక్రవాహనాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దీంతో పెద్ద ఎత్తున వాహనాలు దగ్ధం కావడం, మరింత నష్టం సంభవించడం తప్పిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఆరు ద్విచక్రవాహనాలు పూర్తిగా కాలిపోయినప్పటికి పోలీసుల వేగవంతమైన స్పందన వల్ల భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. సంఘటనపై పోలీసులు ప్రాథమిక వివరాలు సేకరిస్తూ అగ్ని ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ ఘటనతో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో వ్యర్థాలను కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అలాగే స్వాధీనం చేసుకున్న వాహనాలను భద్రతా ప్రమాణాలను అనుగుణంగా నిల్వ ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బీభత్సం సృష్టించిన కారు...

**అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద రచ్చ చేసిన ఆకతాయిలు....**



రేణిగుంట, జూలై 12 ప్రభాతవార్త

రేణిగుంట పట్టణంలో ఆదివారం సాయంత్రం కొంతమంది ఆకతాయిలు కారులో ప్రయాణిస్తూ పలు వీధుల్లో విపరీతమైన హంగామా సృష్టించారు. అందులో ప్రయాణిస్తున్న యువకులు పోలీసులకే సవాల్ విసురుతూ పోలీస్ స్టేషన్ ముందు నుండే పెద్దగా అరుచుకుంటూ వేగంగా వెళ్లారు. రోడ్లపై ఉన్న వారంతా కారు వేగానికి భయపడి వాహనాలను ఆపుకొని దూరంగా పరుగులు తీశారు. కారు బజార్ నుండి పోలీస్ స్టేషన్ మీదుగా రిజిస్టర్ ఆఫీస్ టర్నింగ్ వద్ద క్రాస్ చేసుకుని మంచి నీళ్ల గుంట సమీపానికి వచ్చి వినాయక నగర్ వైపు వెళ్లిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పార్క్ వద్ద పిల్లలు ఆడుకుంటున్నారని పొరపాటున కారు ఎవరినైనా గుద్ధి ఉంటే పరిస్థితి ఏంటంటూ అక్కడున్న వారు ప్రశ్నిస్తున్నారు. అసలు అందులో ఉన్న ఆకతాయిలు ఎవరు ఎందుకు ఇలా చేశారు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పోలీస్ స్టేషన్ వద్ద పెద్ద పెద్ద అరుచుకుంటూ వెళ్లడం వెనుక పోలీసులు మమ్మల్ని ఏం చేస్తారన్న ధీమానా? లేక మద్యం సేవించి ఆ మత్తులో అలా ప్రవర్తించారా? అనే విషయాన్ని పోలీసులే తేల్చాలి అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## పోలేరమ్మ భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**



4లో

# సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు ఇక రానట్లే!

- చేతులు ఎత్తివేసిన వ్యవసాయశాఖ
- 9 మండలాల్లోని రైతులకు విత్తనాలు సరఫరా చేసి మిగిలిన 20 మండలాలను మోసం చేసిన ప్రభుత్వం
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయశాఖ సలహాలు

చిత్తూరు, జులై 12 ప్రభాతవార్త:

రైతులకు ఖరీఫ్ సీజన్‌లో వర్షాధారంగా సాగు చేయడానికి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసే రాయితీ వేరుసెగన విత్తనాలు జిల్లాకు ఇక వచ్చే అవకాశం లేదని వ్యవసాయ శాఖకు చెందిన కొంతమంది అధికారులు రైతులకు స్పష్టం చేస్తున్నారు. మే నెలాఖరు నాటికి రైతులకు పంపిణీ చేయాల్సిన సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు జులై సగం మాసం పూర్తి కావడంతో ఖరీఫ్ వేరుసెనగ అదను సైతం ముగియనుండటంతో ఇక రైతులకు సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు అందించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా పంపిణీ చేసే సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు జిల్లాలోని ఏ ఒక్క మండలానికి సరఫరా చేయకుండా వున్నట్లైతే జిల్లాలో ఎక్కడా సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేయలేదని రైతులు భావించి మిన్నకుండిపోయి వుండేవారు. అయితే ప్రభుత్వం జూన్ నెలాఖరు నుండి జిల్లాలోని 9 మండలాల పరిధిలోని రైతులకు 6 వేల క్వింటాళ్ళ సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేయడంతో జిల్లా వ్యాప్తంగా వున్న మిగిలిన 20 మండలాల పరిధిలోని రైతులు ప్రభుత్వంపై గుర్రుగా వున్నారు. తమకు సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేయకుండా ప్రభుత్వం ఈ సీజన్‌లో మోసం చేసిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఆశించిన వర్షాలు నమోదు కాకపోవడంతో మే, జూన్ నెలల్లో అడపా దడపా కురిసిన వర్షాలకు వేరుసెనగ సాగుకు పొలాలను దుక్కి దున్ని సిద్ధం చేసుకున్న రైతులు విత్తనాల కోసం తమిళనాడు, కర్నాటక ప్రాంతాలకు వెళ్ళి ఎక్కువ ధరలు పెట్టి కొనుగోలు చేసి కొంతమంది రైతులు తమ పొలాల్లో వేరుసెనగ పంట విత్తారు. ప్రస్తుతం రైతుల వద్ద వేరుసెనగ విత్తనాలు ఏ మాత్రం లేకపోవడంతో ఖరీఫ్ అనంతరం రానున్న రబీ సీజన్‌లో అత్యధిక రైతులు బోరుబావుల కింద వేరుసెనగ పంట సాగు చేస్తారు. ఆ సమయంలో పొలాల్లో విత్తనాలు విత్తడానికి సైతం ప్రస్తుతం రైతుల వద్ద వేరుసెనగ లేకపోవడంతో వారిలో ఆందోళన నెలకొంది. వ్యవసాయశాఖ ఇప్పట్లో వేరుసెనగ విత్తనాలను సబ్సిడీ ధరకు పంపిణీ చేస్తే ఖరీఫ్‌లో వేరుసెనగ విత్తకపోయినా రబీ సీజన్‌లో వేరుసెనగ విత్తడానికైనా విత్తనం సిద్ధంగా వుంటామని ధైర్యం వుంటుందని, అయితే ప్రస్తుతం ప్రభుత్వం సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేయకపోవడంతో రబీ సీజన్‌లో వేరుసెనగ సాగుపై ఆందోళన నెలకొందని రైతులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో వర్షాధారంతో రైతులు పెద్ద ఎత్తున వేరుసెనగ పంట సాగు చేస్తారు. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్‌లో 50 వేల ఎకరాల సాధారణ విస్తీర్ణంలో వేరుసెగన పంట సాగు అయ్యే పరిస్థితి వుండటంతో ప్రభుత్వం జిల్లాకు ఈ ఖరీఫ్‌కు 27,225 క్వింటాళ్ళ వేరుసెనగ విత్తనాలు కేటాయించింది. ప్రభుత్వం కేటాయించిన వేరుసెనగ విత్తనాలు అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి మే నెలాఖరు నుండి జిల్లాకు సరఫరా అవుతాయని జూన్ ప్రారంభంలో రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు. అయితే జూన్ మొదటి వారంలో జిల్లాలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పం, గుడుపల్లి, బైరెడ్డిపల్లి, వి.కోట, పలమనేరు, వెదురుకుప్పం, బైరెడ్డిపల్లి మండలాలకు 6 వేల క్వింటాళ్ళ వేరుసెనగ విత్తనాలు సరఫరా కావడంతో ఆ మండలాల పరిధిలోని రైతులకు ఈ విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు పంపిణీ చేశారు.

# పేరుకే నాయకులు...పట్టించుకునే దిక్కేలేదు!

ప్రభాతవార్త-తిరుపతి:



రాష్ట్రంలోనే ఎంతో ప్రాధాన్యత ఉన్న తిరుపతి నియోజకవర్గంలో అధికార టిడిపిలో డజనుకు పైగా పదవులు ఉన్న నాయకులు ఉన్నారు. నియోజక వర్గం నుంచి జాతీయ స్థాయి నేతలు ఉన్నారు. కొందరికి రెండేసి పదవులు ఉన్నాయి. అయినా వైసిపి నేతలను సమర్ధ వంతంగా ఎదుర్కోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి అయిన దానికి కానిదానికి మరీ పనిగట్టుకుని టిటిడి, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా ఎంపిడాక్టర్ గురుమూర్తి,ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి పని చేస్తున్నారు. రాజకీయ విశ్లేషకుడు పురుషోత్తం రెడ్డి ప్రతి రోజు మీడియాలో సిఎం చంద్రబాబు నాయుడు, అమరావతి, నీటి ప్రాజెక్టుల మీద విమర్శలు చేస్తున్నారు. అయితే వారి విమర్శలను ఖండించే టిడిపి నాధుడే కరువయ్యారు. కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పార్లమెంటు అధ్యక్షురాలిగా ఉన్నారు. తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. నీలాయ పాలెం విజయకుమార్ జాతీయ అధికార ప్రతినిధి, బయో డైవర్సిటి సంస్థ చైర్మన్ గా ఉన్నారు.నరసింహ యాదవ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఉన్నారు. ఇక సిఎం బంధువు రవి నాయుడు శాప్ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పదవులు నిర్వహిస్తున్నారు.తిరుపతికి చెందిన మాల్యాద్రి జాతీయ నాలెడ్జ్ కమిటీ చైర్మన్ గా ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పచ్చదనం సుందరీకరణ చైర్ పర్సన్ పదవిలో ఉన్నారు. కుమారమ్మ రాష్ట్ర స్థాయి డైరెక్టర్ పదవితో పాటు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. సదాశివం రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవిలో ఉన్నారు. అన్నా అనితా యాదవ్ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. జె బి శ్రీనివాస్ నియోజక వర్గం ఇన్‌చార్జిగా, మహేష్ యాదవ్ గంగమ్మ గుడి చైర్మన్ గా, బి.శ్రీధర్ వర్మ రాయలసీమ మీడియా కో ఆర్డినేటర్ గా పదవులు నిర్వహిస్తున్నారు. అయితే ఒకరు కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పని చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. సీనియర్ నాయకులు సూరా సుధాకర్ రెడ్డి, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, మబ్బు దేవ నారాయణ రెడ్డి, బుల్లెట్ రమణ, వి.పుష్పావతి యాదవ్, కృష్ణ యాదవ్, కంకణాల రజనీకాంత్ నాయుడుడు తదితరులు పదవులు దక్క లేదన్న నిరాశలో ఉన్నారు. ఈ నేపద్యంలో జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్ ఒకే ఒక్కడుగా వైసిపిపై బాణాలు సంధిస్తున్నా టిడిపి నాయకులు మాత్రం అధికారం ఉండి ప్రయోజనం లేకుండా పోతున్నారనేది టిడిపి కార్యకర్తల్లో బాహాటంగా విమర్శలు.

# స్వర్ణముఖినది మాయం....

**ఆక్రమణలతో భవిష్యత్‌పై భయం**

తిరుపతిరూరల్, జూలై 12 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ మండలంలో స్వర్ణముఖి నది క్రమంగా కనుమరుగవుతోందన్న ఆరోఫణలు తీవ్ర అందోళన కలిగిస్తున్నాయి. ఏకంగా స్వర్ణముఖినే యదేచ్ఛగా పూడ్చివేస్తూ ఆక్రమణలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోఫిస్తున్నారు. ట్రాక్టర్లు, జెసిబిలతో నదిలో మట్టిని నింపడం, వ్యర్థాలు పారబోసి నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం ద్వారా నదిని భూమిగా మార్చే ప్రయత్నాలు బహిరంగంగానే సాగుతున్నాయని ఆయా ప్రాంత ప్రజలు చెబుతున్నారు. ఇది రోజుల తరబడి జరుగుతున్నప్పటికీ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. తనపల్లి ప్రధాన రోడ్డు మార్గంలో స్వర్ణముఖి ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకునే పరిస్థితి ఏర్పడిందని రాకపోకలు సాగించే ప్రజలు చెబుతున్నారు. వర్షాలు వస్తే నీరు వెళ్ళే మార్గం ఎక్కడా? అంటూ ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. నది ప్రవాహం ఆగిపోతే సమీప గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. నదిని కాపాడాల్సిన అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఆక్రమణలు పర్యావరణానికి కూడా ముప్పుగా మారుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. జీవ వైవిధ్యం నష్టం, వరదల ప్రమాదం పెరగడం వంటి పరిణామాలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. తక్షణమే ఆక్రమణలను తొలగించి, స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాన్ని పునరిద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మెన్ తీరే వేరబ్బా!

## సమీక్షలకు డుమ్మా!

శ్రీకాళహస్తి, జూలై 12 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ పదవి ఎంతో కీలకం. స్థానికంగా ఈ పదవిని దక్కించుకోవాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలుగుదేశం ఓ వ్యక్తి పేరు ప్రకటించింది. అయితే ఒకటిన్నర సంవత్సరం తరువాత వివిధ సమీకరణల తరువాత ఈ పదవి జనసేన పార్టీకి దక్కింది. జనసేన నాయకుడు పార్టీ కోసం పోలీసు చేత చెంపదెబ్బతిన్న సామాన్య కార్యకర్తకు కీలకమైన దేవస్థానం చైర్మెన్ పదవిని కట్టబెట్టారు. అయితే ఆయన ధర్మకర్తల మండలి సమావేశాలు ఏర్పాటు చేయటంలో ఎందుకో ఉదాసీనత. అధికార సమీక్షలకు డుమ్మా,ప్రారంభోత్సవాలు,అవిష్కరణలకు గైరుహాజరు.

రాష్ట్రంలోని పెద్ద దేవాలయాల్లో శ్రీకాళహస్తీశ్వరాలయం ఒకటిగా ఉంది. ఈ ఆలయం మీద ప్రభుత్వందృష్టిసారించింది. ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా వందల కోట్లు ఆదాయం వస్తుంది.ప్రతిరోజూ కనీసం 20వేల మంది రద్దీ రోజుల్లో కనీసం 30 నుంచి 40వేల మంది భక్తులు వస్తుంటారు. ఇటీవల ప్రభుత్వం ఇక్కడ పైలట్ ప్రాజెక్టుగా 'అన్ని సేవలను అన్‌లైన్ ' చేసింది. కొత్త ప్రయోగం కాబట్టి కొన్ని బాలారిష్టాలు చోటు చేసుకున్నాయి.అయితే వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాల్సిన ధర్మకర్తల మండలి పత్తాలేదు. చైర్మెన్ ప్రతి రోజూ ఉద్యోగిలా ఆలయానికి వఛ్చి వెళుతుంటారు. ఏ ఆలయానికి అయితే ధర్మకర్తల మండలిని ప్రభుత్వ నియమిస్తుందో అక్కడ ఏ సమావేశానికి అయినా ధర్మకర్తల మండలి సభ్యులు, చైర్మెన్ తప్పని సరిగా హాజరు కావాలి. ఇదోమ్యాన్‌డేటరీగా వస్తుంది. ఇప్పటి వరకు 1984లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నియమించిన ధర్మకర్తల మండళ్ళలో ఆలయంలో ఏ సమావేశం ఏర్పాటు చేసినా ధర్మకర్తల మండలి చైర్మెన్ తప్పని సరిగా హాజరౌతున్నారు. కొన్ని సందర్భాల్లో కొందరు ఇఓ లు 'ఇది సలహా మండలి మాత్రమే అని' భావించినప్పటికి సమావేశాలకు చైర్మెన్లు హాజరయ్యారు. అయితే ప్రస్తుత చైర్మెన్ తీరే వేరబ్బా! అన్నట్లు మారింది.ఈ నెలలో జరిగిన సమావేశాల తీరును పరిశీలిద్దాం. స్వర్ణముఖి నదీని శుభ్రం చేసే కార్యక్రమాలో దేవస్థానంతో పాటు బిజెపి నాయకులు హాజరయ్యారు. అయితే ధర్మకర్తల మండలి సభ్యులు హాజరు కాలేదు. ఇక చైర్మెన్ కార్యక్రమాలు ముగింపు సమయంలో హాజరై మమ అనిపించారు. తరువాత ధర్మరాజుల స్వామి తిరునాళ్ళ ఏర్పాట్లుకు సంబంధించి నిర్వహించిన అధికారులు,సిబ్బంది, అర్చకుల సమావేశానికి చైర్మెన్ హాజరు కాలేదు.మరుసటి రోజు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ సారధ్యంలో సమీక్ష నిర్వహించారు. కానీ ఆ సమావేశానికి కూడా హాజరు కాలేదు. ఇక ధర్మరాజుల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణలకు శాసనసభ్యుడు, బోర్డులోని బిజెపి, తెలుగుదేశం సభ్యులు హాజరయ్యారు.కానీ చైర్మెన్ హాజరు కాలేదు. అక్షరాభ్యాసానికి డుమ్మా కొట్టారు.అయితే ఆలస్యంగా వచ్చినట్లు సమర్థించుకున్నారు.అధికారిక కార్యక్రమాలకు కూడా చైర్మెన్ హాజరు కాకపోవటంలో ఆంతర్యమేమిటి? అనే చర్చ చోటు చేసుకుంది.

**ఆహ్వానిస్తున్నారా? లేదా?**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రతిష్టాత్మకంగా నియమించిన ధర్మకర్తల మండలి పగ్గాలను ప్రభుత్వం జనసేనానికి అప్పగించారు. ధర్మకర్తల మండలి పరిపాలనలో చోటు చేసుకుంటున్న ఒడుదుడుకులను సరిదిద్దుటకు భక్తుల బాధలను తీర్చుటకు ఏర్పాటు చేస్తారు. చైర్మెన్ బోర్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ అధికారులతో మమేకమై పరిష్కరించాలి. కానీ ఇక్కడ ఏం జరుగుతుంది? అనేది పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

13 CTR 2:13 CTR 2.qxd 7/12/2026 11:11 PM Page 1



# జోరుగా ఇసుక, మట్టి అక్రమంగా తరలింపు

- చిత్తూరులో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు
- చిత్తూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి ధ్వజం



**చిత్తూరు, జులై 12 ప్రభాతవార్త:**
చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జోరుగా ఇసుక, మట్టి అక్రమంగా తరిస్తున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి ధ్వజమెత్తారు. చిత్తూరు వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి ఆదివారం మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ పనులు చేస్తున్నట్లు కొంతమంది పేర్కొంటున్నారన్నారు. ఇసుక, మట్టిని అక్రమంగా తరలించడం చిత్తూరు అభివృద్ధి ఎలా అవుతుందని ఆయన నిలదీశారు. కాజూరు చెరువు నుండి రోజుకు 300 ట్రాక్టర్ల మట్టి తరలి వెళ్తున్నదని, అలాగే చిత్తూరు రూరల్ మండలం నుండి రోజుకు 30 టిప్పర్ల ఇసుక తమిళనాడు రాష్ట్రం చెన్నైకి తరలివెళ్తున్నదని ఆరోపించారు. ఇసుక, మట్టిని అక్రమంగా తరలించడంను ప్రశ్నిస్తే వైకాపా అభివృద్ధిని అడ్డుకుంటోందని చెప్తున్నారని ఆరోపించారు. అలాగే చిత్తూరు గంజాయి విక్రయాలకు నిలయంగా మారిందని ఆయన ధ్వజమెత్తారు. ప్రశాంత్‌నగర్‌కు చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ మహిళా నాయకురాలు, ఒక మాజీ కార్పొరేటర్ గంజాయి విక్రయదారులతో ఒప్పందాలు చేసుకుని రూ.5 లక్షలు వసూలు చేశారని చిత్తూరు కోడై కూస్తోందని ఈ విషయంపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. అలాగే ఏడేళ్ళ క్రితం టిడ్కో ఇళ్ళ నిర్మాణం కోసం లబ్దిదారులు చెల్లించిన వాటా మొత్తంను వారికి టిడ్కో ఇళ్ళు మంజూరు చేయకుండా ఇప్పుడు తిరిగి చెల్లించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తూరులో టిడ్కో ఇళ్ళ మంజూరు కోసం డిపాజిట్ చేసిన ఆరు వందల మంది లబ్దిదారులకు టిడ్కో ఇళ్ళు నిర్మించి ఇస్తామని ఆయన పేర్కొన్నారు.

## వైభవంగ శివ పార్వతుల కల్యాణ మహోత్సవం



**పెనగలూరు, జూలై 12 ప్రభాతవార్త**
రైల్వే కోదూరు నియోజకవర్గం పెనగలూరు మండలం తిరుణంపల్లి గ్రామంలో వెలిసిన అతి పురాతన కామాక్షి సమేత వనేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణ సందర్భంగా శివ పార్వతుల కల్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగ జరిగాయి. శివ పార్వతులను ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛ రణలతో కళ్యాణం కనుల్ల పండుగ ల నిర్వహించారు. ఈ కల్యాణ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు శివయ్య స్వామి తీర్థ ప్రసాదాలను అందించారు. అన్నదానప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కల్యాణ వేడుకల్లో రైల్వే కోదూరు నియోజకవర్గం టీడీపీ మహిళా నాయకురాలు ముక్కా వరలక్షుమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు.

## వల్లివేడులో రాజకీయ్ద్వష్టు కక్షలతో కత్తితో



- కేసు నమోదు, నిందితుడి కోసం ప్రత్యేక గాలింపు

**పాకాల, జూలై 12, ప్రభాతవార్త**
రాజకీయ మరియు వ్యక్తిగత కక్షల నేపథ్యంలో పాకాల మండ లం వల్లివేడు గ్రామంలో శనివా రం రాత్రి ఘోర ఘర్షణ చోటు చేసుకుంది. టీడీపీ నాయకుడు, పాకాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాగ్యరి సతీష్ కుమార్ రెడ్డి (45) పై అదే గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ మాజీ సర్పంచ్ కటారి ప్రత్యూష్ రెడ్డి అలియాస్ నాని (40) పదునైన కత్తితో ప్రాణాంతక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పాకాల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి. చిన్న గోవిందు తెలిపారు. పోలీసులు మరియు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వల్లివేడు గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు సతీష్ కుమార్ రెడ్డి గతంలో వైఎస్సార్‌సీపీలో పనిచేసేవారు. ఎన్నికల ముందు ఆయన తెలుగుదేశం పార్టీలో చేరి ప్రస్తుతం చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో నిందితుడు ప్రత్యూష్ రెడ్డి ఆయనపై గత కొంతకాలంగా రాజకీయ, వ్యక్తిగత కక్షలను పెంచుకున్నాడు. బాధితుడి అనుచరుడైన కాదాటి దయ అనే వ్యక్తిని కూడా 2029లో మా ప్రభుత్వం వస్తుంది, అప్పుడు మిమ్మల్ని ఎవరినీ వదిలిపెట్టము అంటూ నిందితుడు గతంలో బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. శనివారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో, వల్లివేడు నుండి ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్‌కు వెళ్లే మార్గంలో ఉన్న బంగా రెడ్డి మామిడి తోట వద్ద సతీష్ కుమార్ రెడ్డి తన బంధువులు కాదాటి దయ, శివకుమార్ రెడ్డిలతో కలిసి కూర్చొని మాట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో నిందితుడు ప్రత్యూష్ రెడ్డి కారులో అక్కడికి చేరుకుని, పెద్ద శబ్దంతో రక్త చరిత్ర సినిమా పాటలు పెట్టి రెచ్చగొట్టేలా ప్రవర్తించాడు. అనంతరం సతీష్ కుమార్ రెడ్డి వద్దకు వచ్చి పాత గొడవలు, రాజకీయ విభేదాలను ప్రస్తావిస్తూ వాగ్వాదానికి దిగాడు. కోపంతో ఊగిపోతూ, హత్య చేయాలనే ఉద్దేశంతో తను వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో సతీష్ కుమార్ రెడ్డి కడుపు భాగంలో బలంగా పొడిచాడు. తీవ్ర రక్తస్రావంతో సతీష్ కుమార్ రెడ్డి అక్కడికక్కడే కుప్పకూలిపోగా, నిందితుడు ఘటనా స్థలం నుండి పరారయ్యాడు. గమనించిన బంధువులు క్షతగాత్రుడిని తక్షణమే తిరుపతిలోని నారాయణాద్రి హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ అత్యవసర విభాగంలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పాకాల పోలీస్ స్టేషన్‌లో సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ టి. చిన్న గోవిందు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ టి. చిన్న గోవిందు మాట్లాడుతూ ప్రస్తుతం ముద్దాయి పరారీలో ఉన్నాడన్నారు. అతడిని పట్టుకోవడానికి ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. గ్రామంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకూడదనీ ఈ కేసుకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పాకాల పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు.

## వరసిద్దుని సేవలో టీటీడీ సీఎస్ఓ



**కాణిపాకం, జూలై 12 ప్రభాతవార్త:**
తిరుమల తిరుపతి దేవస్థానం సీఎస్ఓ మురళీ కృష్ణ ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవం సిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆల య దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ పెం చల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ వేద మండపంలో ఆశీర్వచననం చేసి స్వామివారి శేషవస్త్రాలను, తీర్థ, ప్రసాదాలను, చిత్రపటాన్ని అంద జేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, స్థానిక ఎస్సై నరసింహులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

## వీసీ సతీమణి మృతికి జాతీయ సంస్కృత వర్సిటీ నివాళి



**తిరుపతి విద్య జూలై 12 ప్రభాత వార్త**
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి సతీమణి రామలక్ష్మి మ్ర శ్వాసకోశ సంబంధిత అనారోగ్యంతో ఆదివారం కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం రాత్రి స్విమ్స్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ కుటుంబ సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ తీరని విషాదాన్ని భరించే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని, పరమపదించిన రామలక్ష్మి మ్ర ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని శ్రీ వేంకటేశ్వర

## ముస్లీంలకు వైకాపా అండ



**పెనుమూరు, జులై 12 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ముస్లీం సోదరులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తోందని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పూనేపల్లి నుండి ఇటీవల హాజ్ యాత్రకు వెళ్ళి తిరిగి వచ్చిన ముస్లీంలు ఆదివారం రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ ముస్లీంల సౌకర్యార్థం పూనేపల్లి గ్రామంలో సిసి రోడ్లు, షాదీమహల్, ఉర్దూ పాఠశాల భవనాలను నిర్మించడంతో పాటు ముస్లీం వృద్ధులందరికీ పెన్షన్లు మంజూరు చేశామన్నారు. ఈ సందర్భంగా హాజ్ యాత్ర నుండి తీసుకువచ్చిన ప్రసాదాలను ముస్లీంలు దయాసాగర్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీం నేతలు ముక్తార్ ఆలీ, ఇమ్రాన్, ఉమర్‌ఆలీ, షౌకత్, జాను తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**చిత్తూరుహెల్త్, జులై 12 ప్రభాతవార్త:**
ప్రజా సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి సోమవారం ఉదయం 9.30 గంటల నుండి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో ఉదయం 9.30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిసఉన్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు తప్పక హాజరై ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని సకాలంలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అలాగే నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు విధిగా హాజరై ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ కోరారు.

## తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న పలువురు పార్టీ నేతలు



**రైల్వే కోడూరు అర్బన్, జూలై 12 ప్రభాతవార్త**
రైల్వేకోడూరు పట్టణంలోని రాఘవరాజుపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపి పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి, యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపూడి గ్రామ పంచాయితీ సోమాకులపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు మేర పచ్చ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ముక్కారూపానందరెడ్డి పలు పార్టీల నుండి కొత్తగా చేరిన కుటుంబాలకు కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం అభివృద్ధి పాలన అభివృద్ధి పట్ల అంకితభావం గల పరిపాలనతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి నాయకత్వం చొరవ, అభివృద్ధి సంక్షేమం పట్ల, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిస్తున్న చొరవ, ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై ముక్కారూపానందరెడ్డి నాయకత్వంపై అపార నమ్మకంతో పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు, పరిపాలన సంక్షేమ అభివృద్ధి కోసం పడుతున్న తపన చూసి ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరడం తనకెంతో సంతోషాన్ని ఇస్తుందని నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు, ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నానని జూలై 2వ తారీఖున జి రాంజీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభోత్సవంలో భాగంగా ముక్క వారి పల్లి పంచాయతీ నందు నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పాల్గొని రైల్వే కోడూరు నియోజకవర్గానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు, నిధులు ప్రకటించారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలని మంగంపేటలో జరిగిన బహిరంగ సభను కని విని ఎరుగని రీతులో దిగ్విజయవంతం చేసిన రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు విదీతి పార్టీ అభిమానులకు కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు. టిడిపి తీర్థం పుచ్చుకున్న వారిలో బండారు వెంకటరమణ, బండారు సుబ్బరామయ్య ,తోట రామ్మూర్తి ,తోట శివయ్య, తోట సుబ్రహ్మణ్యం, జోగినేని చంద్రయ్య, జోగినేని సుబ్బ నరసయ్య, తోట మల్లికార్జున, తోట మురళి ,సుంకర శ్రీకాంత్, శ్రీనివాసులు, పత్తి వెంకటేష్, కొండయ్య, తోట నాగరాజు, షేక్ తో పాటు పలువురు పచ్చ కండువా కప్పుకున్న వారిలో వున్నారు.

## సామాన్యభక్తులకు అభిషేక అవకాశం

**శ్రీకాళహస్తి, జూలై 12 ప్రభాతవార్త**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం ఆలయానికి వచ్చిన భక్తులందరికి అభిషేక దర్శనం అవకాశం కల్పించబడుతుందని దేవస్థానం ఓ ప్రకటన విడుదల చేసింది. సోమవారం అమావాస్యఘడియలతో పాటు ఆరుద్ర నక్షత్రం తోకలసి వచ్చిన పర్వదినం కాబట్టి రద్దీని దృష్టిలో ఉంచుకొని స్వామి అమ్మవార్ల అభిషేకం అవకాశం కల్పించాలని ధర్మకర్తల మండలి సూచించిన మేరకు సాధారణంగా జారి చేసే టిక్కెట్లు తో పాటు అదనంగా జారి చేయటానికి నిర్ణయించినట్లు దేవస్థానం ప్రకటనలో సూచించింది. వచ్చిన ప్రతి భక్తుడు స్వామి అమ్మవార్ల అభిషేకాలల్లో పాల్గొనటానికి అవకాశం కల్పించినట్లు వివరించారు.

# దుర్గమ్మ ఆలయ చైర్మన్ నియామకంపై అసంతృప్తి

**చిత్తూరు, జులై 12 ప్రభాతవార్త:**
చిత్తూరు గిరింపేట దర్గమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ నియామకంపై అసంతృప్తి రాజుకుంటోంది. చిత్తూరులో ప్రముఖ దేవాలయంగా పేరుగాంచిన దుర్గమ్మ ఆలయంకు స్థానికంగా వున్న దుర్గానగర్ కాలనీ, గిరింపేట, గొడుగుమూరు ప్రాంతాలకు చెందిన వారికి చైర్మన్‌గా నియమించడం అనవాయితీగా వస్తోంది. అయితే ప్రస్తుతం ఈ అనవాయితీకి విరుద్దంగా చిత్తూరు బజారు వీధికి చెందిన బైసాని బాబురావును ఆలయ చైర్మన్‌గా నియమించడంతో స్థానికంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. గిరింపేట దుర్గమ్మ దేవస్థానం చైర్మన్‌గా బైసాని బాబురావును ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు స్థానికులను ఏ మాత్రం సంప్రదించకుండా నియమించడంపై గిరింపేట, దుర్గానగర్ కాలనీ, గొడుగుమూరు ప్రాంతాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. చిత్తూరు బజారు వీధిలోని శ్రీరాములు గుడి చైర్మన్ పదవిని అనవాయితీగా ఆర్యవైశ్యులకు కట్టబెట్టడం అనవాయితీగా వస్తోంది. అయితే ఈ సారి శ్రీరాములుగుడి చైర్మన్‌గా ఆర్యవైశ్యులకు చెందిన వారిని నియమించకుండా ఇతర వర్గానికి చెందిన వారిని నియమించడంతో అక్కడ స్థానికంగా అసంతృప్తి నెలకొంది. ఈ అసంతృప్తిని అధికమించడానికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ఆ ప్రాంతంకు చెందిన వ్యక్తికి గిరింపేట దుర్గమ్మగుడి చైర్మన్ పదవి కట్టబెట్టారని ఇక్కడి స్థానికులు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి సైతం గిరింపేట దుర్గమ్మ గుడి చైర్మన్ పదవికి గిరింపేట, దుర్గానగర్ కాలనీ, గొడుగుమూరు ప్రాంతాల్లోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అర్హులు కారా! అని ప్రశ్నించారు. స్థానికులకు చైర్మన్ పదవి కట్టబెట్టకుండా ఇతర ప్రాంతాల వారికి అనవాయితీకి విరుద్దంగా చైర్మన్ పదవి కట్టబెట్టడం సరికాదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వస్తే స్థానికులకు మాత్రమే గిరింపేట దుర్గమ్మ గుడి చైర్మన్ పదవి కట్టబెడుతామని ఆయన స్పష్టం చేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## కుప్పం అభివృద్ధిలో జర్నలిస్టులు భాగస్వామ్యం కావాలి

- ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్



**కుప్పం, జూలై 12 ప్రభాతవార్త**
సిఎం చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధిలో జర్నలిస్టులు సైతం భాగస్వామ్యం కావాలని ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ కోరారు. ఆదివారం కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన జర్నలిస్టులతో నిర్వహించిన చిట్‌చాట్ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వాస్తవ రూపంలో చేరవేయడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని కోరారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి జర్నలిస్టుల సహకారం ఎంతో అవసరం అనద్నారు. ఈసందర్భంగా ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్ తదితరులు జర్నలిస్టులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను సిఎం చంద్రబాబునాయుడు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ పాల్గొన్నారు.

## నేడు కుప్పంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

- కడ పి.డి. వికాస్ మర్మత్



**కుప్పం, జూలై 12 ప్రభాతవార్త**
కుప్పం నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంను సోమవారం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10.30గంటలనుంచి మధ్యాహ్నం1గ ంట దాకా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలపై నేరుగా వినతులు స్వీకరిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాని న్న సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రామీణ ఆలయాల అభివృద్ధికి సిఎం చొరవ

- ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం



**కుప్పం, జూలై 12 ప్రభాతవార్త**
కుప్పం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గ్రామదేవతల ఆలయాల అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయించారని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. ఆదివారం తొట్లిగానిపల్లి గ్రామంలో25లక్షల వ్యయంతో శ్రీబసవేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులకు శాస్త్రోకంగా భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా కుప్పం ప్రాంతంలో 134ఆలయాల అభివృద్ధికి 34కోట్ల దాకా నిధులను మంజూరు చేయడం సంతోషకరమన్నారు. కుప్పం ప్రాంతంలో ప్రజల్లో ఆధ్యాత్మిక అభివృద్ధి, ఆలయాల పరిరక్షణకు సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. విడతల వారీగా గ్రామదేవతల ఆలయాలతో పాటు పెద్ద ఆలయాలను సైతం ఆధునీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమాల్లో పికె ఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కార్పోరేషన్ డైరెక్టర్ బాబు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బేటప్పనాయుడు, స్థానిక నేతలు మునస్వామిశెట్టి, నాగభూషణం, బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియకు సహకరించాలి



**రామకుప్పం, జూలై 12 ప్రభాతవార్త**
మండలంలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంకు ప్రజలు సహకరించాలని టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి కోరారు. ఆదివారం వారు పలు సచివాలయాల వద్దకు వెళ్లి సర్ ప్రక్రియపై బిఎల్ఎలు, బిఎల్ఓలతో చర్చించారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన అవకాశం మరో రెండు రోజుల్లో ముగియనుందని ప్రజలు కూడా తమ ఎను ్యమరేషన్ ఫారాలు త్వరగా అందించి ఓటుహక్కు పొందాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ రవిరెడ్డి, మంజునాథరెడ్డి, టివి రవి, అల్లిశీన, బాలరాజు, ఆదిల్, మంజునాథ్, నియాజ్, హరి, మంజు, పవన్, సుబ్రమణ్యం, మోహన్ పాల్గొన్నారు.

## అనుమానాస్పదరీతిలో వ్యక్తి మృతి

**శాంతిపురం, జూలై 12 ప్రభాతవార్త**
మండలంలోని కెనమాకులపల్లికి చెందిన సురేష్ (30)అనే వ్యక్తి బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి గ్రామం వద్ద అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. ఇతను టెంకాయలు చెట్లనుంచి దించేందుకు వెళ్లాడని సమాచారం. ఏం జరిగిందో తెలియదు కానీ సురేష్ మృతి చెందాడు. ఈ విషయంగా బైరెడ్డిపల్లి పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. మృతుడికి ఇద్దరు పిల్లలు కలరు.

## నేడు పోలీసు గ్రీవెన్స్

**చిత్తూరుహెల్త్, జులై 12 ప్రభాతవార్త:**
ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుండి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ దూడి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సమస్యలపై వినతిపత్రాలను పోలీసు ఉన్నత అధికారులను కలిసి అందిస్తే వాటిని పరిశీలించి వారు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారన్నారు. అలాగే సబ్ డివిజన్ కేంద్రాల్లో సోమవారం సంబంధిత పోలీసు అధికారులు హాజరై ప్రజల నుండి సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి వాటిని పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## దాసరి మఠంలో అర్ధరాత్రి గొడవ

**తిరుపతి, జులై 12 ప్రభాతవార్త:**
తిరుపతి నగరంలోని ఎస్టీవి నగర్ దాసరిమఠంలో ఇరువర్గాల మధ్య గొడవ తలెత్తింది. ఇందులో ఓ వ్యక్తి పై కొంత మంది దాడి చేయడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రాత్రి దాసరి మఠంలో గంజాయి సేవిస్తున్న వారిని ప్రశ్నించిన మత్తులో ఉన్న ప్రసాద్. మమ్మల్ని ప్రశ్నిస్తావా అంటూ ఇటుక రాయి తో దాడి చేశారు. దాడిలో గాయపడిన ప్రసాద్‌ను రుయాకు తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్ ప్రసాద్ ఫిర్యాదు మేరకు ఈస్టు పోలీసులు కేసు నమోదు చేశారు.

వార్త, సోమవారం 13, జులై 2026

చెలి

## లక్ష్యం దిశగా నడవాలన్నా..



ఆడపిల్లలుగా పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే ఎన్నో అవాంతరాలు ఎదురుకావొచ్చు. అలాగని ప్రతి చిన్నదానికీ నిరాశపడితే మీరు మరింత బలహీనంగా మారొచ్చు. లక్ష్యం దిశగా నడవాలన్నా, శక్తిని పుంజుకోవాలన్నా.. మీ అలవాట్లను, ఆలోచనా శైలినీ ఇలా మార్చుకుని చూడండి.

చాలామంది తమలో లేనివి ఏంటో గమనించుకోవడం వదిలేసి.. ఇతరులతో పోటీపడుతుంటారు. ఇలాంటి పోలిక, పోటీ మీకు మేలు చేయకపోగా అది దక్కనప్పుడు ప్రతికూల ఆలోచనలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఫలితంగా మిమ్మల్ని మరింత నిరాశలోకి నెట్టేసే ప్రమాదం ఉంది. ఎదుటివారి విజయాన్నీ మనస్ఫూర్తిగా స్వీకరించండి. మీలోని లోపాల్ని బేరీజు వేసుకోండి. మీ బలహీనతల్ని సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. పురుషాధిక్యత, ఇతర సామాజిక పరిస్థితులు మీకెన్నో ఆంక్షల్ని అడ్డుపెట్టొచ్చు. అంత మాత్రాన మీ ప్రయాణాన్ని ఆపేయాల్సిన అవసరం లేదు. దానికోసం మనలోని శక్తిని వందశాతం వినియోగించు కోవడానికి ప్రయత్నించాలి. అప్పుడే మీ శక్తి సామర్థ్యాల మీద వాస్తవిక అంచాన రావడంతోపాటు, లోటుపాట్లను సరిదిద్దుకునే అవకాశమూ దక్కుతుంది. విశాల ప్రపంచంలో అవకాశాలు అపారం. వాటిని అందుకోవా లంటే.. ముందు మనపై మనకు నమ్మకం ఉండాలి. ఏదైనా లక్ష్యం చేరుకోవాలను కున్నప్పుడు మాట్లాడాల్సిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం ముఖ్యం. దానికోసం ఎప్పటి కప్పుడు మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోవ డానికి ప్రయత్నించండి మీరు చేరుకునే వ ార్గంలో మీకు ఇదెంతో తోడ్పడుతుంది. ◻

## వీటికి దూరంగా ఉండడమే మేలు!

మధుమేహం ఉన్నవారితోపాటు, అధిక బరువు తగ్గాలనుకునే కొంతమంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను తీసుకుంటుంటారు. అయితే వీటితో కొన్నిటిలో ఆస్పర్టేమ్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కృత్రిమ తీపి పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరి స్తున్నారు. కొన్ని ఆహార పదార్థాల్లాగే కృత్రిమ తీపి పదార్థాలు కూడా అందరికీ



పడకపోవచ్చు. కొంతమందిలో వీటిని తీసుకోవడం ద్వారా కడుపుబ్బరం, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకు వీటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు.

**క్యాలరీల విషయంలో...** కృత్రిమ తీపి పదార్థాల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కొన్ని పదార్థాల్లో అయితే అసలు క్యాలరీలే ఉండవు. అందుకే కొంతమంది తమ ఫిట్‌నెస్ కాపాడుకోవడా నికి, బరువు తగ్గడా నికి ప్రయత్నించే వారు కూడా కృత్రిమ తీపి పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు. అయితే ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే శరీరానికి అవసరమైన నిర్ణీత క్యాలరీల విషయంలో రాజీ పడకూడదంటున్నారు నిపుణులు.

**సహజసిద్ధమైనవే...** కృత్రిమ తీపి పదార్థాలు సహజ సిద్ధంగా లభించే పదార్థాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు. కాబట్టి తక్కువ క్యాలరీలు ఉన్న తీపి పదార్థాల కోసం సహజంగా లభించే పదార్థాలను ఉపయోగించడమే మంచిదంటున్నారు నిపుణులు. వీటిని తీసుకోవడం వల్ల కేవలం రుచి మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందే అవకాశం ఉంటుంది.

**నిపుణులను సంప్రదించాలి..** అలాగే మధుమేహ రోగులకృత్రిమ తీపి పదార్థాలను వాడే విషయంలో సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

**నీటి మోతాదు తగ్గకుండా..** మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ తగినన్ని నీళ్లు తీసుకోవడం తప్పనిసరి. అయితే కొంతమంది కృత్రిమ తీపి పదార్థాలు ఉన్న పానీయాలు తీసుకున్నప్పుడు నీళ్లు తాగరు. కానీ, ఇలాంటప్పుడు కూడా నీళ్లు తాగాలంటూన్నరు నిపుణులు. నీళ్లు శరీరంలోని మలినాలను తొలగించి డీ హైడ్రేషన్‌కు గురి కాకుండా కాపాడతాయి. ◻

## పెద్దమ్మాయికి బాధ్యత ఎక్కువ !



చిన్నదానికి దెబ్బ తగిలింది, కూడా ఉన్నావుగా.. చూసుకోలేదా.. అంటూ ఇంట్లో పెద్ద పిల్లలను అజమాయిషీ చేస్తారంతా. తీరా చెల్లెలికన్నా పెద్దమ్మాయిది రెండేళ్లు ఎక్కువ ఉంటుంది. అయినా చిన్నవాళ్ల బాధ్యత పెద్దవాళ్లదే అంటారంతా. దీంతో పాటు పుట్టిన క్రమం పిల్లల వ్యక్తిత్వాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందంటున్నాయి పలు పరిశోధనలు.

సంతానంలో పిల్లలు పుట్టే క్రమం వారి స్వభావం, ప్రవర్తనను ప్రభావితం చేస్తాయంటున్నాయి అధ్యయనాలు. అందరికన్నా పెద్దవాళ్లు కుటుంబంలో బాధ్యతగా, నాయకత్వ స్థానంలో ఉంటాయి. తల్లి దండ్రుల ఏకాగ్రత, అడిగిందల్లా పొందడం వంటివన్నీ ముందుగా వీరికే దక్కుతాయి. దీంతో అందరి ప్రేమ దక్కి తాము కూడా స్నేహభావం తో ఉంటారు. తన తర్వాత పుట్టిన పిల్లల బాధ్యత రావడంతో బాధ్యతాయుతంగా మారతారు. తమ్ముడు అల్లరి చేస్తే తప్పు అని చెప్పాలి కదా అనే తల్లిదండ్రుల మాటలతో తనకన్నా చిన్న వారికి తాను రోల్‌మోడల్‌గా ఉండాలనే వ్యక్తిత్వం వస్తుంది.

**మధ్యవాళ్లు..** తనకన్నా పెద్దవాళ్లు, చిన్నవాళ్లకు మధ్య సతమతుల్యంగా ఉంటారు. తమకంటూఐ గుర్తింపు పొందడానికి కృషి చేస్తూ, నైపుణ్యాలను పెంచుకుంటారు. తమకన్నా పెద్దవారికి, చిన్నవారికి సహకారాన్ని అందిస్తూ, వాళ్ల మధ్య వచ్చే విభేదాలకు మధ్యవర్తిత్వం వహిస్తారు. ఇక, చివరి పిల్లలు పుట్టే సమయానికి తల్లిదండ్రులకు పెంపకంలో అనుభవం వస్తుంది. ఒత్తిడికి గురికాకుండా పెంచడంవల్ల ఈ పిల్లల్లో ఆందోళన ఉండదట. అందరి ప్రేమ పొంది గారంగా పెరుగుతారు. నిర్లక్ష్యం వైఖరి వస్తుంది. నియమాలు, నిబంధనలు సడలి సాహసోపేతంగా ఉంటారు.

**ఒకే ఒక్కరైతే...** తల్లిదండ్రుల నుంచి ఎక్కువ ప్రేమ దొరుకుతుంది. పోటీ లేకుండా పెరుగుతారు. మనసుకు నచ్చింది చేస్తారు. అమ్మానాన్నతో ఎక్కువ గడుపుతారు. అయితే అనుకున్నది అందకపోతే తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. ఉన్నతవిద్యను అభ్యసించడంలో, సామాజిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ముందుంటారట. పిల్లల వరుసక్రమం ప్రకారం కాకుండా, ప్రతి సంతానం వ్యక్తిగత జలాలను పెంపొందించేలా తల్లిదండ్రులు మద్దతు అందించగలిగితే వాళ్ల వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో మలచొచ్చు అంటున్నారు నిపుణులు. ◻

## వెలుగు దీపం

బౌద్ధ సాహిత్యంలో ప్రాచీన గ్రంథాలలో ధమ్మపదం ఒకటి. ఇది భగవాన్ గౌతమ బుద్ధుడు బోధించిన అమూల్యమైన ధర్మ సూత్రాల సంకలనం. ధమ్మపదం అంటే "ధర్మానికి చూపే పదాలు" లేదా "ధర్మ వచనాలు" అని అర్థం. ఇందులోని ప్రతి గాథ మానవ జీవితాన్ని సత్యం, శాంతి, కరుణ, జ్ఞానం వైపు నడిపించే దివ్య సందేశాన్ని అందిస్తుంది. "మనస్సే అన్ని కార్యాలకు మూలం" అని బుద్ధుడు మనస్సు గొప్పతనాన్ని వివరిస్తాడు .మన ఆలోచనలు పవిత్రంగా ఉంటే మన మాటలు, మన చేతలు కూడా పవిత్రంగా ఉంటాయి. మంచి ఆలోచన లు మంచి జీవితానికి పునాది అని ధమ్మపదం బోధిస్తుంది. ధమ్మపదం ప్రధాన సందేశం అహింస, కరుణ, మైత్రి. ద్వేషాన్ని ద్వేషంతో కాదు, ప్రేమతోనే జయించవచ్చని బుద్ధుడు బోధించాడు. ఈ బోధన నేటి సమాజంలో కూడా ఎంతో ప్రాసంగికమైనది. క్షమాగుణం, దయ, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను అలవర్చుకోవడం ద్వారా వ్యక్తి మాత్రమే కాదు, సమాజం కూడా శాంతి మయంగా మారుతుంది. ధమ్మపదం మనకు సత్యం, ధర్మం, నియమశీలత ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఇంద్రియా లను అదుపులో ఉంచుకొని, చెడు ఆలోచన లను విడిచిపెట్టి, సత్కార్యాలను ఆచరించే వ్యక్తి నిజమైన విజేత అని బుద్ధుడు పేర్కొన్నాడు. వేల మందిని యుద్ధంలో జయించడం కంటే తన మనస్సు ను జయించిన వాడే గొప్పవాడని ధమ్మపదం ప్రకటిస్తుంది. ఈ ప్రపంచంలోని సంపదలు, కీర్తి, భోగాలు శాశ్వతం కావు. కానీ ధర్మం, సద్గుణాలు, సేవాభావం మాత్రం మన జీవి తాన్ని చిరస్థాయిగా గొప్పదిగా నిలబెడతాయి. ధమ్మపదం మనకు మానసిక ప్రశాంతతను, ఆధ్యాత్మిక బలాన్ని, నైతిక జీవనానికి అవసర మైన మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. మతంతో సంబంధం లేకుండా ప్రతి మనిషి ఈ గ్రంథం లోని బోధనలను ఆచరిస్తే వ్యక్తిగతంగా సంతో షాన్ని, సామాజి కగా శాంతిని పొందగలడు. సత్యం, కరుణ, అహింస, సహనం, ఆత్మ నిగ్రహం, జ్ఞానం వంటి మహోన్నత విలువ లను మన జీవితంలో ఆచరించమని పిలుపు నిచ్చే దివ్య గ్రంథం. ధమ్మపదంలోని బోధన లను మన దైనందిన జీవితంలో అనుసరించి నప్పుడు మన వ్యక్తిత్వం వికసిస్తుంది, కుటుంబంలో ఆనందం పెరుగుతుంది, సమాజంలో శాంతి నెలకొంటుంది. ఈ పవిత్ర ధర్మవచనాలు ప్రతి హృదయానికి వెలుగునిచ్చి, మానవాళిని శాశ్వత శాంతి మరియు మోక్షమార్గం వైపు నడిపించుగాక.

## పుస్తక పఠనమే..



కొంతమంది పిల్లలు గట్టిగా బయటకు చది వితే నెమ్మదిగా చదవలేవా అంటూ తిడు తుంటాం. కానీ ఇలా పుస్తక పఠనం చేయ డం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయంటు న్నారు. నిపుణులు. అవేంటంటే..

పిల్లలు పుస్తకంలో పదాలను గుర్తిస్తూ బయటకు చదివేటప్పుడు వాటిని గుర్తుంచు కోవడానికి ప్రయత్నిస్తారు. అంతేకాదు విషయాన్ని సులభంగా గ్రహించగలుగుతారు. ఇది వారిలో జ్ఞాపకశక్తి పెంచుతుంది. విని నేర్చుకునే వారిని ఆడియో లెర్నర్స్ అంటారు. ఇలాంటివారు దేన్నైనా శ్రద్ధంగా వినడానికి ప్రయత్నిస్తారు. వారిలో భాషానైపుణ్యం మెరుగుపడి చిన్నతనం నుంచే ఉచ్ఛారణ అలవాటు అవుతుంది. పదాలు సులభంగా నేర్చుకుంటారు. చాలామంది పిల్లలకు చదవమంటే చిరాకు వస్తుంది. అదే గట్టిగా చదువు అంటే మాత్రం ఎంతో హుషారుగా ఉంటారు. దీని వల్ల వారిలో ఉన్న ఒత్తిడి, ఆందోళనలు దూరం అవుతాయని అంటున్నారు. ◻

## కిచెన్ కింగ్ మసాల ..



**ఫలానా మసాలా పొడి వల్ల కూం సూపర్‌గా ఉంది లాంటి ప్రకటనలు చూస్తుంటాం కదూ! అలాంటి వాటిల్లో 'కిచెన్ కింగ్ మసాలా' ఒకటి .** ఇది బయట కొనేకంటే ఇంట్లోనే చేసుకుంటే మంరిత తాజాగా ఉంటుంది. ప్రిజర్వేటివ్స్ ఉండవు కనుక ఆరోగ్యానికీ మంచిది. తేలిగ్గా ఎలా చేయా లంటే.. మినపప్పు, పచ్చి శనగ పప్పు, షాహీ జీరా, ఆవాలు ఒక్కో చెంచా చొప్పున, మెంతులు పావు చెంచా,3 సోంపు 2 టేబుల్ స్పూన్లు ధనియాలు 3 టేబుల్ స్పూన్లు, ఒకటిన్నర చెంచా జీలకర్రలను సన్న సెగ మీద వేయించాలి. అవి గోధుమ రంగులోకి మారేసరికి మంచి వాసన వస్తుంది. అందులో అంగుళం చొప్పున దాల్చినచెక్క,శొంఠి, మూడు బిర్యానీ ఆకులు, 12 లవంగాలు, 8 యాలకులు, 2 నల్ల యాలకులు (బ్లాక్ కార్డమమ్), ఒక జాపత్రి, ఒక స్టార్ మొగ్గ, అర జాజికాయ, 7 ఎండు మిరపకాయలు, అర టేబుల్‌స్పూన్ గసగసాలు, 2 టేబుల్ స్పూన్ల చొప్పున మిరియాలు, మెంతి ఆకులు పొడి వేసి ఇంకాస్త వేయించాలి. మంచి సువాసన వస్తున్నప్పుడు దించేయాలి. అవి చల్లారాక..చెంచా చొప్పున పసుపు, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి జతచేసి గ్రైండ్ చేయాలి. అంతే.. 'కిచెన్ కింగ్ మసాలా' సిద్ధం. దీన్ని తడిలేని గాలి చొరబడని డబ్బాలో భద్రం చేసుకుంటే టామాటో, బంగాళదుంప లాంటి కూరల దగ్గర నుంచి బిర్యానీ వరకూ ఎందులో వేసినా వారెవా అనిపిస్తుంది. ◻

తెర

## 'కొరియన్ కనకరాజు'

### ఆగస్టు 7న వరల్డ్ వైడ్ రిలీజ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ హారర్‌కామెడీ 'కొరియన్ కనకరాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఇంతకుముందు విడుదలైన టైటిల్ గ్లింప్స్, హారర్, కామెడీ, కొరియన్ కల్చర్ ఎలిమెంట్స్ కూడిన ఈ చిత్రంలోని వినోదాత్మకంగా చూపిస్తూ భారీ బజ్‌ను సృష్టించింది. ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ 'కంసంనిదా' కూడా చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.

చిత్ర నిర్మాతలు ఆగస్టు 7వ తేదీన ప్రపంచవ్యాప్త థియేట్రికల్ విడుదల తేదీగా అధికారికంగా ఖరారు చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఆటిట్యూడ్, ఇంటెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. వరుణ్ తేజ్ ఒక చేతిలో రక్తం మరకలున్న కత్తి, మరో చేతిలో గ్రెనేడ్‌తో కుర్చీలో హుందాగా కూర్చుని, రఫ్ అండ్ అల్ట్రాస్టైలిష్ అవతార్‌లో కనిపిస్తున్నారు. భయపెట్టే కొరియన్ గ్యాంగ్‌స్టర్ల గ్యాంగ్ చుట్టుముట్టి ఉన్నప్పటికీ, అతను ఏమాత్రం బెదరనట్లు కనిపించారు. కళ్లు చెదిరే నియాన్ లైటింగ్ బ్యాక్ డ్రాప్, గ్యాంగ్‌స్టర్ నేపథ్యం మరింత ఆసక్తిని పెంచింది. రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, కమెడియన్ సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఎస్. థమన్ సంగీతం అందించగా, మనోజ్ రెడ్డి కటసాని డీవోపీగా పని చేస్తున్నారు. విలక్షణమైన కథాంశం ఆకట్టుకునే వినోదంతో 'కొరియన్ కనకరాజు' అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. చిత్ర నిర్మాతలు విడుదల తేదీని ఖరారు చేయడంతో వరుసగా అప్డేట్స్ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## 'హ్యాపీ జర్నీ' నుంచి ఫస్ట్ సింగిల్



రొటీన్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, మహిళల భావోద్వేగాలను ప్రధానంగా తీసుకుని రూపొందుతున్న చిత్రం 'హ్యాపీ జర్నీ'. ఏడు మంది మహిళల జీవితాల చుట్టూ తిరిగే ఈ కథలో అన్నపూర్ణమ్మ, ఆమని, యాంకర్ ఝాన్సీ, పాయల్ రాధాకృష్ణ, జినీషా అలిశెట్టి, రూపా శ్రీనివాస్, సునైనా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. పృథ్వీ దండమూడి, వంశీ, రవి శివ తేజ పైల కీలక సహాయ పాత్రలను పోషించారు. గుత్తా ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్లపై బాలాజీ గుత్తా, కౌశిక్ రెడ్డి నిర్మిస్తున్న 'హ్యాపీ జర్నీ' చిత్రంతో అభిరామ్ నాయుడు దర్శకుడిగా పరిచయం అవుతుండగా, తరుణ్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫస్ట్ లుక్, టీజర్‌తో భారీ అంచనాలను రేకెత్తించిన చిత్ర బృందం, ఇప్పుడు 'ఆనందమే' ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసి, మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ప్రారంభించింది. శేఖర్ చంద్ర అందించిన స్వరాలు ఉత్సాహాన్ని నింపేలా ఉన్నాయి. సురేష్ బానిసెట్టి రాసిన సాహిత్యం బంధాల నుంచి బయటపడి స్వేచ్ఛగా ఎగిరే పక్షులతో మనసులోని ఆనందాన్ని పోలుస్తూ ఎంతో అందంగా సాగింది. పారిస్, మాంట్‌పెలియర్, ఇతర అందమైన యూరప్ ప్రాంతాల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా, అద్భుతమైన విజువల్స్‌తో పాటు హృదయానికి దగ్గరైన భావోద్వేగాలను కూడా అందించబోతోంది. కథ విదేశీ నేపథ్యంలో సాగినా, అందులోని మనుషుల అనుబంధాలు, భావాలు ప్రతి ఒక్కరికీ దగ్గరగా అనిపించేలా ఉంటాయి. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తుండగా, మణికందన్ సుబ్రమణియన్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. చోటా కె. ప్రసాద్ ఎడిటర్‌గా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

## 'క్వీన్'లో కీలక పాత్రలో నటిస్తున్న రమ్యకృష్ణ



ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ యామినీ ఇఆర్‌ను హీరోయిన్‌గా పరిచయం చేస్తూ టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రతన్ రిషి హీరోయిన్ సెంట్రిక్ కథతో 'క్వీన్' మూవీని రూపొందిస్తున్నారు. ఈ సినిమాను వన్ సర్కిల్ ఫిలింస్ బ్యానర్ నిర్మిస్తోంది. ఈ చిత్రంలో కాళకేయ ప్రభాకర్, అజయ్ ఘోష్ విలన్స్‌గా నటిస్తున్నారు. డైలాగ్ కింగ్ సాయికుమార్ హీరోయిన్ తండ్రి పాత్రను పోషిస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా నుంచి ఒక ఇంపార్టెంట్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. 'క్వీన్' చిత్రంలో ఒక పవర్ ఫుల్, స్ట్రాంగ్ క్యారెక్టర్‌లో ప్రముఖ నటి రమ్యకృష్ణ నటిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి లక్ష్మీ ృ ప్రణతి పాత్రలో రమ్యకృష్ణ తన నటనా ప్రతిభతో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతున్నారు. రమ్యకృష్ణ తమ సినిమా టీమ్‌లో జాయిన్ అవుతున్న సందర్భంగా చిత్రబృందం ఆమెకు ఆహ్వానం పలికారు. 'క్వీన్' చిత్రాన్ని వాస్తవ ఘటనల ఆధారంగా, రియల్ క్యారెక్టర్స్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఫిక్షనల్ స్టోరీతో దర్శకుడు రతన్ రిషి రూపొందిస్తున్నారు. 2006-2010 మధ్య కాలం నేపథ్యంగా ఈ చిత్ర కథ సాగనుంది. ప్రస్తుత సొసైటీ తో ముడిపడి ఉన్న ఒక ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీని ఈ చిత్రంలో ప్రేక్షకులు చూడబోతున్నారు. "క్వీన్" సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్

## 'చోర శిఖామణులు'

### పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం



శ్రీకరివివాన్ సమర్పణలో శ్రీకరి క్రియేషన్స్ బ్యానర్ మీద బానూరు నాగరాజు నిర్మిస్తున్న చిత్రం 'చోర శిఖామణులు'. ఆనంద్ కుర్మా ఈ మూవీకి కథ, కథనం, మాటలు అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్, క్రైమ్, కామెడీ జానర్‌లో రానున్న ఈ మూవీలో రామ్ తేజ్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, నరేష్, అజయ్ ఘోష్, సంపూర్ణేష్ బాబు, మురళీధర్ గౌడ్, అప్పు, కరణ్, జబర్దస్త్ సత్యశ్రీ తదితరులు ముఖ్య పాత్రలను పోషించనున్నారు.

'చోర శికామణులు' చిత్ర ప్రారంభోత్సవం, పూజా కార్యక్రమాలకు త్రినాథరావు నక్కిన, దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తపు సన్నివేశానికి దామోదర ప్రసాద్, ప్రసన్న కుమార్, త్రినాథరావు నక్కిన స్క్రిప్ట్ అందించగా.. తొలి సన్నివేశానికి త్రినాథరావు నక్కిన గౌరవ దర్శకత్వం వహించారు. ఈ మూవీకి ఆనంద్ రాజావిక్రమ్ సంగీత దర్శకుడిగా, జగదీష్ కొమరి కెమెరామెన్‌గా, యాక్షన్ కొరియోగ్రఫీ బాధ్యతలను డ్రాగన్ ప్రకాష్ నిర్వహించనున్నారు. జూలై 25 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మంచి సాంగ్‌తో ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుందని టీం తెలిపింది. ముమ్ముందు మరిన్ని అప్డేట్‌లతో మేకర్స్ అంచనాలు పెంచేందుకు ప్లాన్ చేస్తున్నారు.

## 'చెన్నై లవ్ స్టోరీ' 24న రిలీజ్



హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా 'కలర్ ఫోటో', 'బేబి' వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్‌కెఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'చెన్నై లవ్ స్టోరీ'. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్‌పై ఎస్‌కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాకు బ్లాక్ బస్టర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ నెల 24న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు 'చెన్నై లవ్ స్టోరీ' మూవీ రెడీ అవుతోంది. ఈ రోజు మెలోడీ బ్రహ్మ మణిశర్మ పుట్టినరోజు వేడుకల్ని 'చెన్నై లవ్ స్టోరీ' టీమ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ, నిర్మాతలు ఎస్‌కెఎన్, సాయి రాజేష్, సహ నిర్మాత ధీరజ్ మొగిలినేని, డైరెక్టర్ రవి నంబూరి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మణిశర్మకు బర్త్‌డే విషెస్ తెలిపారు. ఈ సినిమాకు మణిశర్మ కంపోజ్ చేసిన 'తొలి ప్రేమం తోపు కాదే..', 'వదలనే..','జిగితార..', 'హుయిలా హుయిలా' పాటలన్నీ ఛాట్ బస్టర్స్‌గా మ్యూజిక్ లవర్స్‌ను అలరిస్తున్నాయి.

## ప్రతిభ కలిగిన విద్యార్థులకు నగదు పురస్కారం



**కోట,జులై 12 ప్రభాతవార్త** కోటలోని కోటమ్మ ఆలయం వద్ద ఆదివారం షిరిడి సాయి అక్షయ సేవాసమితి ఆధ్వర్యంలో దాతల సహకాంతో 40మంది విద్యార్థులకు పదోవతరగతిలో చక్కని ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అంద చేశారు. ఒక్కొక్క విద్యార్థికి రూ 5వేల వంతును అందచేశారు. అదే విధంగా ఇంజినీరింగ్‌లో పేద విద్యార్థులకు ఒక్కోకరికి రూ 10వేలు వంతున 30 మంది విద్యార్థులకు సహాయం అందచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి,జి.కె. సూపర్ స్పెషల్‌టీ ఆసుపత్రి అధినేతటి.గోపాల్ కృష్ణయ్య,హజరైయ్యారు. చైర్మెన్ అల్లం రమణయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి కోట ప్రాంతంలో విద్యా రంగంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. తమ సంస్థకు సహకరిస్తున్న దాతలకు ఆయన పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలంలో ఎంఇఒ మస్తానయ్య,వాకాడు ఎంఇఒ నశీంఅలీ, కోట.ఎవికెఆర్ జిడ్పి హెచ్‌ఎం.కరుణాకర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు,పెళ్లూరు కోటీశ్వరరెడ్డి,గిరిదర్‌రెడ్డి, రావూరి వెంకటేశ్వర్లు, వెంకటరమణారెడ్డి,శివరామయ్య శెట్టి,ఆవుల సుబ్బయ్య,బాబురావు,పాల్గొన్నారు.

## నేడే జలీల్ అహ్మద్ చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ



**కోట, జూలై 12 ప్రభాతవార్త** కోట మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని బాలికలకు సోమవారం మధ్యాహ్నం 4 గంటలకు కోటలోని బాలుర ఉన్నత పాఠశాలలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం కరుణా కర్‌రెడ్డి తెలిపారు. 8, 9 తరగతులు చదువుతున్న బాలికలకు ఈ సైకిళ్లను జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ చేతుల మీదుగా పంపిణీ జరుగుతుందని హెచ్‌ఎం తెలిపారు. ఏప్రిల్ నెలలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ దాతృ త్వంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ రోజు ఎమ్మెల్యే సునీల్‌కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర 53 సైకిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. సోమవారం 594 సైకిళ్లను జలీల్ అహ్మద్ పంపిణీ చేస్తారని చెప్పారు.

## 84 శాతానికి చేరిన ఎస్ఐఆర్ డిజిటైజేషన్ : తహశీల్దార్ ఏ. లక్ష్మీప్రసన్న



**కొడవలూరు, జూలై 12 ప్రభాతవార్త**:మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో డిజిటైజేషన్ వేగంగా కొన సాగుతోందని తహశీల్దార్ ఏ. లక్షీ మ్రప్రసన్న తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 41,622 ఎన్యుమరేషన్ ఫారాలు (ఈఎఫ్‌లు) పంపిణీ చేయగా, వాటిలో 34,913 ఈఎఫ్‌లను డిజిటైజ్ చేసి 83.88 శాతం పురోగతి సాధించినట్లు వెల్లడించారు.గ్రామాల వారీ గా పరిశీలిస్తే పార్లపల్లి 95.55 శాతంతో తొలి స్థానంలో నిలవగా, రామతీర్థం 90.18 శాతం, అలగానిపాడు 87.92 శాతం, వరిణి 86.60 శాతం, అన్నారెడ్డిపాలెం 85.17 శాతం, రామచంద్రా పురం 84.98 శాతం, దంపూరు 82.67 శాతం, వావిళ్ల 82.37 శాతం, ఊటుకూరు 81.72 శాతం, విడవలూరు 81.50 శాతం, చౌకచెర్ల 81.06 శాతం, ఊటుకూరు పెద్దపాళెం 80.70 శాతం, ముదివర్తి 76.93 శాతంతో డిజిటైజేషన్ కొనసాగుతోంది.మిగిలిన ఈఎఫ్‌ల డిజిటైజేషన్‌ను మరింత వేగవంతం చేసి ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా వంద శాతం లక్ష్యాన్ని చేరుకునేందుకు బీఎల్‌వోలు, సూపర్ వైజర్లతో సమన్వయం చేసి చర్యలు చేపట్టినట్లు తెలిపారు



## కోటలో సర్ 92 శాతం వేగం పెంచిన అధికారులు



**కోట,జులై 12 ప్రభాతవార్త** సర్ డిజిటైజేషన్ ప్రక్రియ మరో 48 గంటల్లో ముగియనుంది. కోట మండలంలో ఆదివారం సాయంత్రం 6గంటలకు 92 శాతం పూర్తియింది. మరో 8 శాతం కూడా పూర్తి చేసే ధిశలో అధికారం యంత్రాగం వేగం మరింత పెంచింది. ఇప్పటికే తహిసీల్దార్ కె.జయజయరావు ఈ సర్ ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి రోజు కోట మండలంలోని 52 పోలింగ్ కేంద్రాల్లో ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేప డుతూనే క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు.ప్రధానంగా కోట, విధ్యానగర్, గూడలిలో ఎక్కువగా ఓటర్ల ఇతర ప్రాంతాల్లో ఉండటంతో ఆయా ప్రాంతాల్లో కొంత మేర బిఎల్‌వ్వోలు మరింత కష్ట పడాల్సి వచ్చింది. అయినా తహిశీల్దార్ ఆయా బిఎల్‌వ్వోలకు ఎప్పుటికప్పుడు వారికి సూచనలు ఇస్తూ సర్ కార్యక్రమాన్ని వేగం పెంచారని చెప్ప వచ్చును.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, జూలై 12, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు విద్యుత్ భవన లో ప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు 0861-2320427 నెంబర్‌లో నిర్వహించబడుతుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘ వేంద్రం తెలిపారు. అలాగే, ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ప్రతి సోమ వారం తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో డయల్ యువర్ సిఎండీ కార్యక్రమాన్ని ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకు 8977716661 నెంబర్‌లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఈ రాఘవేంద్రం కోరారు.



## ముఖ్యమంత్రితో కలిసి డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన మంత్రి నారాయణ

**నెల్లూరు, జూలై 12, ప్రభాతవార్త - వైద్యం** ముంబయి ఆసుపత్రిలో కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయు

## 91 శాతం డిజిటలైజేషన్ పూర్తి



**కోవూరు, జూలై 12 ప్రభాతవార్త** : కోవూరు మండలంలో ఎస్ఐఆర్‌కు సంబంధించి 91 శాతం డిజిటలైజేషన్ పూర్తి కావడం జరిగిందని, మిగిలినది కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి పెటాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్‌వోలకు సూచనలిస్తూ మృతులకు సంబంధించి పర్మినెంట్ మైగ్రేషన్‌కు సంబంధించి వివరాలు నమోదు చేప సమయంలో సంబంధిత బీఎల్‌వోల దగ్గర సంతకం తీసుకోవాలని, అదేవిధంగా బంధువుల వద్ద కూడా మృతులకు సంబంధించిన వివరాలు నమోదు చేసే విషయంలో సంతకం తీసుకోవాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ బషీర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

## ఫ్యాప్టో పోస్టర్ విష్కరణ




**కోవూరు, జూలై 12 ప్రభాతవార్త** : కోవూరులోని మండల విద్యాశాఖ అధికారి ప్రాంగణంలో ఆదివారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవి ష్కరణ కార్యక్రమాన్ని సంఘం ప్రతి నిధులు చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా కో కన్వీనర్ మురళికృ ష్ణ మాట్లాడుతూ 14వ తేది జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో న్యాయమైన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ నెల్లూరులో జరిగే నిరసన కార్యక్రమానికి మద్దతుగా ఈ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందన్నారు. జిల్లా నాయకులు కె. నాగిరెడ్డి, జుల్ఫికర్ ఆలీలు మాట్లాడుతూ పెండింగ్ డీఏలు ప్రకటించి, 30 శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. టెట్ విధానాన్ని రద్దు చేయాలని డి మాండ్ చేశారు. ఫ్యాప్టో నేత డేవిడ్ చిన్నబాబు, వివిధ ఉపాధ్యా సంఘాలనేతలు బి.శ్రీనివాసులు, ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్‌కే ఖాజావలి,భాస్కర్‌రావు, సీహెచ్ వెంకటేశ్వర్లు, టి. వెంకట రామ య్య, బి. శ్రీనివాసు లు, బి. వెంకయ్య, తదితరులు ఉన్నారు.

## ఎక్సైజ్ శాఖకు సంబంధించి 83 కేసులు పరిష్కారం



**కోవూరు, జూలై 12 ప్రభాతవార్త** : కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో కోవూరు ఎక్సైజ్ సర్కిల్‌కు సంబంధించి 83 కేసులు పరిష్కారం కావడం జరిగిందని ఎక్సైజ్ సీఐ కిషోర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 42 కేసులు అక్రమ మద్యానికి సంబంధించి, మరో 41 కేసులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈ 83 కేసులకు సంబంధించి 1,65,416 రూపాయలను అపరాధ రుసుము రూపంలో ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం జరిగిందన్నారు.

## నేడు ఆర్అండ్‌బీ బంగ్లా ప్రాంగణంలో వీపీఆర్ నేత్ర సేవలు




**కోవూరు, జూలై 12 ప్రభాతవార్త** : కోవూరులోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ప్రాంగణంలో సోమవారం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీపీఆర్ నేత్ర బస్సు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ సోమవారం నిర్వహించే ఈ కంటిపరీక్షల శిబిరానికి పెళ్లకూరు కాలనీ, ఎన్ఎస్ఆర్ కాలనీశాంతినగర్ తదితర ప్రాంతాల ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## శ్రీ శాంభవి అంకాల పరమేశ్వరి ఉత్సవాలు ప్రారంభం



**గుండెమడకల (వింజమూరు), జూలై 12, ప్రభాత వార్త:** వింజమూరు మండలం గుండెమడకల గ్రామం లో కొలువై ఉన్న శ్రీ శాంభవి అంకాల పరమేశ్వరి అమ్మవారి వార్షిక తిరుణాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవంలో భాగంగా ఉదయం 7 గంటలకు ఆలయ శుద్ధి, గణపతిపూజ, పుణ్యా హవచనంతో కార్యక్రమాలు మొదలయ్యాయి. నేటి నుండి 5 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో పుట్ట బంగారం, సముద్రపు స్నానం, ఉయ్యాల, జమ్మి చెట్టు పూజ, గ్రామోత్సవం, పొంగళ్లు, బండ్లు తిరుగుట వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉత్సవం ప్రారంభ రోజునే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామమంతా జాతర శోభతో కళకళలాడుతోంది. అమ్మ కరుణ అందరి పై ఉండాలని భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## ఆదర్శవార్డన్ నాగరాజుకు ఘన సన్మానం



**బుచ్చి జులై 12 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డిచే అభినందనలు,సన్మానం అందుకున్న ఎస్‌సి హాస్టల్ వార్డన్ సిహెచ్ . నాగరాజు సేవలు అద్భుతమని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత డాక్టర్ చీదరాల చెన్నయ్య ప్రశంసించారు. ఆదివారం పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో డాక్టర్ చీదరాల చెన్నయ్యను శాలువాలు కప్పి ,మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతు వార్డన్ చదలవాడ నాగరాజు విద్యార్దులకోసం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.హాస్టల్ కార్పోరేట్ స్కూల్స్ కన్నా బాగుందని అభినందించారు.అనంతరం వార్డన్ నాగరాజు మాట్లాడుతు, సిబ్బంది, విద్యార్దులు,అధికారులు అందరి సహకారంతో హాస్టల్‌ని తీర్చదిద్దగలిగేనని ఆయన పేర్కున్నారు. హాస్టల్ అభివృద్దికి మరింత కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్బంగా పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు కె.మురళీమోహన్‌రాజు, ఉపాధ్యాయులు సిహెచ్ ఉమామహేశ్వరరావు, పి.వి.కె ప్రసాద్, జొన్నవాడదేవస్దానం ట్రస్టు బోర్డు మెంబర్ అండగుంట శ్రీనివాసులు వార్డన్‌ని శాలువాలు కప్పిపూలమాలలు వేసి,మెమోంటోనుఅందజేశారు. విద్యార్దులు తల్లిదండ్రులు పాల్గోన్నారు.



## మాదకద్రవ్యాల వినియోగ నిషేద చట్టాన్ని పటిష్టం చేయాలి



**కావలి, జులై 12 ప్రభాతవార్త** : మాదకద్రవ్యాల వినియోగ నిషేద చట్టాన్ని పటిష్టం చేయాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం మానవాళికి ప్రమాదకరమని యువత మాదకద్రవ్యాల వినియోగ నిషేద చట్టంపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఎదగాలని కోరారు. సమాజంలో యువత గంజాయి, బ్రౌన్‌షుగర్ వంటి మత్తుపదార్థాలను సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకానందుని బోధనల ప్రకారం ఉక్కు నరాలు ఇనుప కండరాలు కలిగిన ఆరోగ్య వంతైమన యువత ఈ సమాజానికి అవసరమని పేర్కొన్నారు. ఈ మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే దుష్ఫలితాలపై యువతకు అవగాహన పెంచాలని పౌర సమాజాన్ని కోరినారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## గంధమహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ



**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త** గూ డూరు పట్టణంలో వెలసియున్న హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా (చిన్న దర్గా) వారి గంధమహోత్సవ కరపత్రా ల ను ఆదివారం దర్గా ముస్లిం వెల్ఫేర్ కమి టీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ చేతు ల మీదుగా కమిటీ సభ్యుల సమక్షంలో దర్గా ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్, ముజావర్ మగ్దూమ్‌లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సఫర్ మాసం చంద్రోదయం రోజున హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా వారి దర్గా నందు నిషాన్ జండా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పద్దెనిమిదవ రోజున గంధం జరుగుతుందని దాదాపు 175 సంవత్సరాల చరిత్ర కలిగిన దర్గా అని భక్తులు ఎంతో భక్తి విశ్వాసాలతో దర్గాకు వస్తుంటారని మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనం దర్గాలు అని అన్నారు. గంధమహోత్సవ కరపత్రాలను కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించామని ఈ నెల 15వ తేదీ బుధవారం రాత్రి ఏడు గంటలకు నిషాన్ కార్యక్రమం జరుగనుందని ఆగష్టు 2వ తేదీ ఆదివారం గంధమహోత్సవం జరుగనుందని భక్తుల సౌకర్యార్థం దర్గా ఆవరణంలో గంధమహోత్సవం రోజు అన్నదాన కార్యక్రమం నిర్వ హిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు రియాజ్ అహ్మద్, మత గురువులు మగ్దూమ్ అలీషా, షానవాజ్, షబ్బీర్, యస్దాని, గోల్డెన్ గౌస్, మస్తాన్ ఖాదరి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**- గిట్టుబాటు ధరలు కల్పించాలి- యానాది ఎరుకల కులాలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలి**

**- గిరిజన సంక్షేమ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పాలకీర్తి రవి**



**నెల్లూరు సిటీ, జూలై 12, ప్రభాతవార్త** గిరిజనులు (యానాది ఎరుకల కులాలు) సేకరిస్తున్న అటవీ ఫలసాయం సాయాన్ని జిల్లా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ కార్పొరేషన్) ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలని, వేజ్ రేట్ నిర్ణయించి గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ గిరిజన సంక్షేమ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పాలకీర్తి రవి కోరారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల వద్ద ఉన్న అటవీ ఉత్పత్తులను గిరిజన కార్పొరేషన్లలో కానీ, ప్రభుత్వ గుర్తింపు పొందిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలన్నారు. ధరల నిర్ణయం విషయంలో దళారుల ప్రవేశం కానీ, జోక్యంకానీ ఉండకూడదన్నారు. అదేవిధంగా గిరిజనులకు జీవనాధారమైన వన ఉపాధులను మెరుగు పరచడం, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న ఎంఎస్‌పి, ఎంఎఫ్‌ఎం పథకం కింద మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ (ఎంఎఫ్ పిఎస్) ద్వారా కనీస మద్దతు ధరలు కల్పించే దిశగా ట్రైపాడ్ అధికారులు ఇప్పటికే చర్యలు తీసుకోవడం సంతోషదాయకమన్నారు. అదే క్రమంలో గ్రామస్థాయిలో అటవీ ఉత్పత్తులకు సంబంధించిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు గిరిజనులు పారదర్శకంగా విక్రయించుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ కింద ఫల సాయం ఉత్పత్తులు సేకరించే గిరిజనులకు ఆర్థిక స్వావలంబన కల్పించే దిశగా ప్రభుత్వం సవరించిన గిట్టుబాటు ధరల వివరాలను సమీప అటవీశాఖ కార్యాలయంలోనూ, మన సంరక్షణ సమితులలోను అందుబాటులో ఉంచడంతో పాటు ప్రభుత్వమే సేకరించే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. గిరిజనులు సేకరించి అటవీ ఫల సాయం ఉత్పత్తులకు దేశంలోనే మంచి గిరాకి ఉందని, గిరి జన ప్రాంతాల్లోని మైదానాల్లో ఫలసాయం ఉత్పత్తులను విక్రయించుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అటవీ ప్రాంతాల్లో గిరిజనులు సేకరిస్తున్న కరక్కాయలు, ముసిని పిక్కలు, చింతపండు, చింత గింజలు, కొండ చీపుర్లు, దనికాయలు, నల్ల జీడిపిక్కలు తదితర ఉత్పత్తులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేయాలని, అలాగే గిరిజన ఉత్పత్తుల అమ్మకాలు కొనుగోలు విషయాల్లో సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అటవీశాఖ ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు.

## మంట కలుస్తున్న మానవాత్వం

**డబ్బుకోసం మృగాలుగా మారుతున్న మనుషులు**
**బుచ్చి వ్యవసాయాధికారి శ్రీహరి మృతి హత్యగా తేలడం సంచలనం**
**చట్టాన్ని కాపాడాల్సిన పోలీస్ అధికారే కేసును రూట్ మార్చాడన్న ఆరోపణలు**



**బుచ్చి జులై 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం వ్యవసా యాధికారి శ్రీహరి మృతి మిష్టరిగా మారింది. శ్రీహరి మొదటిభార్య లావణ్య జిల్లా ఎస్‌పికి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్ట దంతో తీగలాగితే డొంకకదిలినట్లు అసలు వాస్తవాలు ఒక్కోక్కటి బయటకు వస్తున్నాయి. శ్రీహరి మృతి చెందిన రోజు స్వగ్రామమైన మినగల్లులో అంత్యక్రియలు నిర్వహించే సమయంలో శ్రీ హరి మెడపైన గాయాలు ఉండడంతో దానిని పలు వురు ప్రశ్నించగా కుటుం బసభ్యులు దానిని దాట వేసి,హడావుడిగా దహన సంస్కారాలు చేశారు. అప్పటి నుండి ఈకేసు విషయంలో అందరికి అనుమానంగానే ఉంది.శ్రీహరి విషయంలో అనుమానాలు వ్యక్త పరస్తున్నా పోలీసులు దీనిపైన సీరియస్‌గా తీసుకోకుండా వ్యవహరించడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శలుచేశారు. ఒ పోలీస్ అధికారికి పెద్దఎత్తున ముడుపులు ముట్టాయని దాంతో ఏమి పట్టించుకోలేదని తెలుస్తొంది. జిల్లా ఎస్‌పి చొరవతో ఒక్కోక్క విషయం బయటకు వ స్తుంది. జిల్లా ఎస్‌పి చొరవతో పోలీ సులు అనుమా నితుడ్ని విచారించగా పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బావమ రిదే కుక్క ఇంజక్షన్ మూడు సార్లు చేసి వ్యవసాయాధికారి శ్రీహరిని హత్య చేసి గుండెపోటుగా చిత్రికరించారని తెలు స్తొంది. సొంత బావమరిదే ఈ ఘటనకు పాలు పడితే ఇంక మానవత్వం ఎక్క డుందని పలు వురు విస్తుపోతున్నారు. బావమరిది బ్రతకకోర తాడని పెద్దలు చెబుతుంటారు.కాని ఇక్కడ బావమరిదే హత మార్చాడు, మృతి చెందిన రోజే పోలీ సులు కేసు నమోదు చేసి పోస్టు మార్టరం చేసి వుంటే అప్పుడే వాస్తవాలు బయటపడే వని పలువురు విమర్శలు చేసున్నారు. వివాదరహితుడుగా మండలంలో మంచి పేరు తెచ్చుకున్న శ్రీహరిని ఇలా చేయడం దారుణ మని పలువురు ఖండిస్తున్నారు. మొదటిభార్య చొర వతోనే అసలు విషయాలు బయటకు రాయడం విశేషం.

13 CTR 5:13 CTR 5.qxd 7/12/2026 11:11 PM Page 1



# కోట్లాది మంది హృదయాలను అలరించిన గాన కోకిల జానకి

## -రాయలసీమ రంగస్థలి నివాళి



**తిరుపతి,.జులై 12(ప్రభాతవార్త):**
భారతీయ సినీ సంగీత ప్రపంచంలో తన మధుర గానామృతంతో కోట్లాది మంది హృదయాలను అలరించిన గాన కోకిల ఎస్. జానకి మరణం భారతీయ సంగీత రంగానికి తీరని లోటని రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గాయిని జానకి మృతికి సంతాప సూచకంగా రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో తిరుపతిలోని ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి కళాకారులు పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. "గానం అంటే జానకి... జానకి అంటే గానం" అనే స్థాయికి ఆమె ఎదిగారని గోపీనాధరెడ్డిఅన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా భారతీయ సినీ సంగీతానికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో పాటు అనేక భారతీయ భాషల్లో వేలాది పాటలు ఆలపించి, తన అపూర్వమైన గాత్ర మాధుర్యంతో సంగీత ప్రియుల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహోన్నత గాయని అని కొనియాడారు. ఆమె ఆలపించిన గీతాలు యుగయుగాల పాటు సంగీతాభిమానుల హృదయాల్లో మారుమోగుతూనే ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కార్యదర్శి కేవిన్ రాజ, గౌరవ సలహాదారు డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం, సభ్యులు కన్నప్ప గారి కేశవులు, ఆర్ ఎం ఎస్ భాస్కర్, విగ్రహాల కళ్యాణి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, సురా చంద్రశేఖర్ రెడ్డి, ప్రసాద్, తదితర కళాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## రోడ్డు ప్రమాదాల నివారణపై శ్రీసిటీ పోలీసుల స్పెషల్ పోకస్

### ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన శ్రీసిటీ ఎస్ఐ సుధీర్ రెడ్డి




**వరదయ్యపాలెం, జూలై 12, ప్రభాతవార్త**
వరదయ్యపాలెం మండలం రాచకండ్రిగ వద్ద ఈ రోజు సాయంత్రం శ్రీ సిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుధీర్ రెడ్డి తమ సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించి హెల్మెట్ ధరించని వారికీ అపారద రుసుము విధిస్తూ రోడ్డు భద్రత నియమాల గురించి ప్రయాణికులకు తెలియజేసారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అతి వేగం అత్యంత ప్రమాదకరమని వేగాన్ని తగ్గించి వాహనం నడిపి తమ ప్రాణాలను కాపాడుకోవాలని హెల్మెట్ తప్పని సరిగా ధరించి తమ ప్రాణాలను రక్షించుకోవాలని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని సురక్షితమైన ప్రయాణం సాగించాలని మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని రైడింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకం మృత్యువును ఆహ్వానించడమే అని సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ప్రాణల పట్ల నిర్లక్ష్యం చేయవద్దు అని తమ తమ గమ్యలకు సురక్షితంగా చేరుకోవాలని శ్రీసిటీ ఎస్ఐ సుధీర్ రెడ్డి ప్రయాణికులు తెలియజేసారు.

## బ్రాహ్మణిని అభినందించిన రిషితారెడ్డి

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త**



ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ విదుదల చేసిన దేశంలో శక్తివంతమైన మహిళల జాబితాలో నారా బ్రాహ్మణికి స్థానం దక్కటం అభినందనీయమని బొజ్జల రిషితారెడ్డి అన్నారు.ఆదివారం ఆమెమాట్లాడుతూ వందమంది మహిళలను ఎంపిక చేయగా అందులో నారా బ్రాహ్మణికి స్థానం దక్కటం ఆమె క్రమశిక్షణకు నిదర్శనం అన్నారు. వ్యాపార రంగంలో బ్రాహ్మణి చూపుతున్న సమర్థ నాయకత్వం, కష్టం,నిబద్దత,ప్రజాసేవకు ఇది గుర్తింపుగా నిలిచిందన్నారు. ప్రతి ఏటాఈ మ్యాగజైన్ ఆర్థిక,సామాజిక,సాంకేతిక, విద్య,ఇంధన అమ్మకాల వంటి కీలక రంగాల్లో ప్రభావం చూపతున్న మహిళ నాయకులను ఎంపిక చేయటం జరుగుతుందని రిషితారెడ్డి వివరించారు.ఈ ఏడాది జారి చేసిన వంద మంది మహాళల్లో 94 సంస్థలకు చెందిన మహిళలున్నారని రిషితారెడ్డి తెలిపారు. బ్రాహ్మణి భావితరాల మహిళలకు ఆదర్శం అని మార్గదర్శకం అని అభినందించారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పూజలు అన్నదానాలు

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త**



జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర డెప్యూటీ ఇఒ కొణిదల పవన్ కళ్యాణ్ కుమార్ త్వరగా కోలుకోవాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి సారధ్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు అన్నదానాలు నిర్వహించారు.ఆదివారం పవన్ కళ్యాణ్ భుజం నొప్పితో ముంబైలోని ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న సందర్భంగా డాక్టర్ల కృషితో పాటు భగవంతుని ఆశీస్సులు ఉండాలని చైర్మెన్ సారధ్యంలో కార్యక్రమాలు చేపట్టారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని టూరిస్టు బస్టాండు సమీపంలో వెలసిన అంబలిస్వామిచే నిర్వహిస్తున్నసుబ్రమణ్యం స్వామి ఆలయంలో భక్తులు,దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. సుబ్రమణ్య స్వామి కి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించారు.ఈ కార్యక్రమాల్లో కొట్టెసాయి ప్రసాద్‌తో పాటు పార్టీకి చెందిన తిరుపతిజిల్లా కార్యదర్శి జయప్రకాష్, గరికపాటి చంద్రశేఖర్, కుమార్,రాఘవన, సాంబ, చైతన్య, నటరాజ్, మహేష్,నందకిషోర్ పలువురుజనసైనికులు పాల్గొన్నారు.

## ఎస్సై ధర్మారెడ్డికి ప్రశంసా పత్రం

**రేణిగుంట జూలై 12 ప్రభాతవార్త**




రేణిగుంట అర్బన్ ఎస్సై ధర్మారెడ్డి తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎస్సై ధర్మారెడ్డి వడమాల పేట పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నప్పుడు 2024 నవంబర్ ఒకటవ తేదీ పోక్సో కేసు నమోదయింది. మూడున్నర సంవత్సరాల చిన్నారి బాలికపై వడమాల పేట మండలం ఏ ఎమ్ పురం గ్రామం నందు లైంగిక దాడి ఆ తరువాత చిన్నారి హత్య జరిగింది. అప్పట్లో ఈ కేసు సంచలనమై రాష్ట్ర రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వరకు వెళ్లింది. స్వయంగా ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. నిందితుడిని పట్టుకోవాలని అర్బన్ ఎస్పీ సుబ్బరాయుడు దిగువ స్థాయి అధికారులను ఆదేశించిన విషయం అందరికీ తెలిసింది. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వడ మాల పేట పోలీసులు సాంకేతిక పరమైన పరిజ్ఞానంతో విచారణ జరిపి నిందితుడిని 24 గంటల్లో అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. కేసులో సరైన సాక్షాధారాలు పొందుపరచడం వల్ల నిందితుడైన పాముల నాగరాజు((సుశాంత్) ను దోషిగా నిర్ణయిస్తూ న్యాయస్థానం నిర్ధారించింది. దోషికి సహజ మరణం వరకు కఠినమైన జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి సంచలనాత్మక తీర్పునిచ్చారు. ఈ కేసులో సకాలంలో చార్జీట్ దాఖలు చేసి సరైన ఆధారాలు సమర్పించడంలో అప్పటి వడమాల పేట ఎస్సై ప్రస్తుతం రేణిగుంట అర్బన్ ఎస్సై ధర్మారెడ్డి విధి నిర్వహణను ప్రసంశిస్తూ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ప్రశంసా పత్రం అందజేశారు. ప్రశంసా పత్రం అందుకున్న ధర్మారెడ్డిని రేణిగుంట ప్రజలు అభినందిస్తున్నారు.

## విష్టుకెమికల్స్ కార్మికులకు అవగాహన:



**శ్రీకాళహస్తిరూరల్,జూలై 12 ప్రభాతవార్త**
శ్రీకాళహస్తి మండలం ఊరందూరుకు సమీపంలో వెలసిన విష్ణు కెమికల్స్ కర్మాగారంలో పని చేసే కార్మికులకు శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు గంజాయి,మద్యం వాడకంపై అవగాహన కల్పించారు. సిఐ ఇబ్రహీం సారధ్యంలో కార్డ్ అండ్ సర్చ్ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ ఫ్యాక్టరీలో బీహర్,ఒరిస్సా,యుపి రాష్ట్రంనుంచి వందలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. వారు వ్యవసనాలకు గురై ఆరోగ్యం పాడు చేసుకోకుండా ప్రమాదాలకు గురి కాకుండా చైతన్య పరచారు. కార్మికులను ఫాల్ అన్ చేయించి గంజాయి,మాదక ద్రవ్యాల వాడకంతో వచ్చే అనర్థాలను, ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని వివరిస్తూ అవగాహన కల్పించారు.అంతేకాక కాకుండా ఆక్రమరవాణాకు దూరంగా ఉండాలని లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని వివరించారు.ఈ సందర్భంగా కార్మికులు నివాసముంటున్న కాలనీల్లోనూ, వారి గదుల్లో ఆకస్మిక తనిఖి చేసారు.

## జూనియర్ లెక్చరర్లకు పదోన్నతి

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న జూనియర్ లెక్చరర్లకు ఆదివారం శ్రీ విద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీకళాశాలలో వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించారు ఉమ్మడి చిత్తూరుజిల్లా లోని వివిధ కళాశాలల్లో పనని చేస్తున్న 14 మంది జూనియర్ లెక్చరర్లకు లెక్చరర్లుగా పదోన్నతి లభించింది. ప్రభుత్వ ఎస్‌విపి కళాశాల ప్రిన్సిపల్ వాణిశ్రీ,జూనియర్ లెక్చరర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రవి, జూనియర్ లెక్చరర్ల సంఘ సభ్యులు కిషోర్ సీనియర్ ప్రిన్సిపల్ పద్మావతి,భారతి, డిగ్రీకళాశాల అసోసియేషన్ అధ్యక్షులు నరసింహులు,చిత్తూరుజిల్లా నాన్‌టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు. పదోన్నతి పొందిన లెక్చర్లు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రి విద్యాశాఖను తీర్చి దిద్దుతున్న మంత్రి నారాలోకేష్‌ను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

**రేణిగుంట, జూలై 12 ప్రభాతవార్త**



రేణిగుంట మండలం జాతీయ రహదారి సమీపంలో పాపానాయుడు పేట క్రాస్ వద్ద ద్విచక్ర వాహనం ఆదివారం అదుపుతప్పి పడడంతో దానిపై ప్రయాణిస్తున్న యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు ఇలా పాపా నాయుడు పేట వైపు నుండి ఓ యువకుడు వేగంగా ద్విచక్ర వాహనంపై వస్తు స్పీడ్ బ్రేకర్ ను ఎక్కించి అదుపుతప్పి రోడ్డుపై పడ్డాడు. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం అతనిని రుయా ఆసుపత్రికి తరలించారు గాజులమండ్యం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాజుగుంట దళితుల సమస్యలు పరిష్కరించండి:

### కేవిపియస్



**శ్రీకాళహస్తి రూరల్, జూలై 12 ప్రభాతవార్త**
శ్రీకాళహస్తి మండంలోని రాజుగుంటలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అధికారులు పట్టించుకోవటం లేదని ఆదివారం వ్యవసాయకార్మిక సంఘం,కెవిపియస్ ఆరోపించింది. దళితులుమౌళిక వసతుల్లే తల్లడిల్లుతుంటే పాలకులు,అధికారులు వేడుక చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. నిత్యం సదుపాయాల కల్పన ప్రకటనలతో ప్రజల్ని ఆకట్టుకొనుటకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వ వాస్తవ పరిస్థితిని గుర్తించాలని డిమాండ్ చేసారు.ఈ మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారానికిశంఖారావం పూరించామన్నారు.ఈ కాలనీలో చోటు చేసుకున్న సమస్యల గురించి వివరిస్తూ దళిత వాడకు సరైన రోడ్డు సౌకర్యం కూడా లేదన్నారు.ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలు లేక గృహ నిర్మాణాలకు రున సదుపాయం అందక దళితులు తిప్పలు పడుతున్నారన్నారు. ఇక్కడి దళితులు ఏళ్ళుగా భూములు సాగు చేసుకుంటున్నా పట్టాలు ఇవ్వటంలో రెవెన్యూ అధికారులుమీన మేషాలు లెక్కించుకుంటున్నారని వివరించారు. జిలో 1235 మేరకు శ్మశానం చుట్టూ ప్రహరి గోడను నిర్మించాలని కోరారు. ఆయనతో పాటు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డిపల్లి చెంగయ్య, జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సేవలో కర్నాటక ఎంఎల్‌సి

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తీశ్వరుని సేవలో ఆదివారం కర్నాటక మాజీ ట్రాన్స్‌పోర్టు మంత్రి ప్రస్తుతం ఎంఎల్‌సి హెచ్ ఎం రేవన్న తన సహాచరులతోపాల్గొన్నారు. వారి రాక సందర్భంగా దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆలయ ప్రోటోకాల్ ఎఇఒ లోకేష్‌బాబు, ఎపిఆర్ఒ రవి, బిజెపి ప్రతినిధి చందుల సారధ్యంతో వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.ఆలయ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి స్వామి అమ్మవార్ల చిత్రపటంతో పాటు తీర్థ ప్రసాదాలను అందించారు.ఏర్పాట్లును ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.

## ఎస్వీయూ పిఎస్ సిఐగా నరేష్



**తిరుపతి,జులై 12ప్రభాతవార్త:**
తిరుపతి ఎస్వీయూ పోలీస్‌స్టేషన్ సిఐగా జి.నరేశ్ బాధ్యతలు చేపట్టారు.ఆయన 2007 పోలీస్ బ్యాచ్‌కు చెందిన ఎస్ఐ. ఇదివరకు జిల్లాలో కెవిబిపురం, తిరుమల సిసిఎస్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై బదలీ అయ్యారు. ఆయన మళ్ళీ తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం లో వేచివు న్నాడు. ఆయనను ఎస్ వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు సిఐగా అవకాశం కల్పించారు. ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలని యంత్రణ చేపడతానన్నారు. రెండు విశ్వవిద్యాలయాలు ఉండటంతో విద్యార్థుల్లో పోలీసుల చట్టాలపై అవగాహన కల్పిస్తానన్నారు. అనంతరం ఆయన ఎస్పీ సుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు శ్రీనివాసులు, రవిమనోహరచారి, డిఎస్పీ భక్తవత్సలంను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ముచ్చివోలులో హ్యాండీ క్రాఫ్ట్ చైర్మెన్



**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్ చైర్మెన్ జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరుజిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో జనసైనికుడు దండి నరేంద్ర ఇచ్చిన ఆతిధ్యాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఇక్కడ నియోజ కవర్గంలోని పలువురు జనసైనికులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పసుపులేటి హరిప్రసాద్ జనసైనికులకు దిశ,దెశ నిర్దేశం చేస్తూ జనసేన పార్టీ బలోపేతం చేయటానికి పార్టీఅధ్యక్షులు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. నేడు జనంలో జనసేన పార్టీకి ఎంతో ఆదరణ ఉందన్నారు. మనం జనంతో పయనించాలని పార్టీ అధ్యక్షుని ఆదేశాలను ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయటానికి నడుంబిగించాలని పిలుపు నిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అనుసరించాల్సిన విధానాలతో పాటు ఎన్‌డిఏ కూటమి స్ఫూర్తిని కాపాడుతూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం రాజకీయ పరిణితి కల్గిన నియోజకవర్గం. ఇక్కడ జనసైనికులు ఎంతో జాగ్రత్తగా వ్యవహారించాలని సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దండి నరేంద్ర చూపుతున్న చొరవ,అలాగే సభ్యత్వ నమోదులో ఆయన ఆచరించిన విధానాలను అభినందించారు.

# జనసేన పార్టీ అనుబంధ సంస్థగా

## జనశక్తి విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్



**తిరుపతి,జులై 12ప్రభాతవార్త:**
జనసేన పార్టీ అనుబంధ కార్మిక సంఘంగా జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా శనివారం తిరుపతిలోని శ్రీవారి మెట్టు వద్ద యూనియన్ నాయకులు, సభ్యులు కలిసి 101 టెంకాయలు కొట్టి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తోకల అశోక్ కుమార్ మాట్లాడుతూ డిసిఎం పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలిపారు.జనశక్తి విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థలైన డిస్కంలు, ట్రాన్స్‌కో, జెన్‌కోలలో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ సంస్థల ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామని వెల్లడించారు. యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అళహరి సుధాకర్ మాట్లాడుతూ స్టేట్ జనశక్తి విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్‌కు జనసేన పార్టీ అనుబంధ యూనియన్‌గా గుర్తింపు లభించేందుకు విశేష కృషి చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తాళ్లూరికి యూనియన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ప్రసాద్ ,సి.హెచ్. ప్రసాద్ ,రాష్ట్ర కోశాధికారి ఎస్. పవన్ కుమార్ ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యిరివిశెట్టి వెంకటాద్రి,కాంట్రాక్టు కార్మికుల నాయకుడు బంగారు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచలయ్య అంత్యక్రియలకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



**చిల్లకూరు, జూలై 12, ప్రభాతవార్త :** మండలంలోని నెలబల్లి, రెట్టపల్లి గ్రామ దళితవాడకు చెందిన మంద పెంచలయ్య (47) అనే వ్యక్తి ఆటో నడుపుతూ జీవనం సాగించే వాడు అయితే అతనికి 5 సంవత్సరాల క్రితం పక్షవాతం రావడంతో అప్పటి నుండి ఏ పని చేసుకోలేని స్థితిలో మంచంలో ఉన్నాడు. ఆదివారం ఉదయం పెంచలయ్య మరణించాడు. వారిది పేద కుటుంబం కావడంతో గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు వెంటనే స్పందించి అంత్యక్రియల ఖర్చుల కోసం 15 వేల రూపాయలను ట్రస్ట్ సభ్యుడైన బాబు ద్వారా పెంచలయ్య కుటుంబానికి అందజేసారు.

## రవాణా రంగ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించాలి

**– సిఐటియు ఆటో యూనియన్ జిల్లా నాయకులు బివి. రమణయ్య**



**గూడూరు, జూలై 12, ప్రభాతవార్త :** రవాణా రంగ కార్మికుల పట్ల అధిక శాతం లాభాలు పొందుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మినీ ట్రక్,లారీ,ఆటో కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నాయని, సహాయ సహకారాలు వారి కుటుంబాలకు అందజేయాలని, సిఐటియు ఆటో యూనియన్ జిల్లా నాయకులు బివి. రమణయ్య ఆదివారం గూడూరు లోని సిఐటియు కార్యాలయంలో జరిగిన ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు గూడూరు మినీ ట్రక్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు.దేశంలో జరుగుతున్న పరిణామాలను సాకుగా చూపుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర వస్తువులు, స్పేర్ పార్ట్స్, ఆయిల్, ధరలు విపరీతంగా పెంచి రవాణా రంగాన్ని సంక్షోభంలోకి పోయే విధంగా ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరిగితే వెను వెంటనే ధరలను పెంచే ప్రభుత్వాలు, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర భారీగా తగ్గినా ఈ ప్రభుత్వాలు ఎందుకు తగ్గించడం లేదని, పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని,అలాగే ఎల్ఎల్ఆర్ మంజూరుకు కంప్యూటర్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, వాహనాల ఇన్సూరెన్స్,పొల్యూషన్లకు ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకో వడం జరిగింది. అధ్యక్షులుగా ఏ.రాజగోపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులు కె.సుధాకర్‌యాదవ్,ప్రధాన కార్యదర్శి ఎం.ఈశ్వరయ్య యాదవ్,సహాయ కార్యదర్శి సి.హెచ్.శ్రీనివాసులు,కోశాధికారి డి.వేణులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కమిటి సభ్యులుగా నవకోటి మస్తాన్,సిహెచ్‌నాగేంద్ర,పి.కోటేశ్వరరావు,వి.శ్రీనివా సులు, బి.గురవయ్య,పి.సాయికుమార్,ఏ.విజయచంద్ర, జి.వెంకటేశ్వర్లు కొనసాగనున్నారు.

## అంగన్‌వాడీల్లో జ్ఞానజ్యోతి

**– ఒక నుంచి అంగ్ల అక్షరాల బోధన**

**కోట,జులై 12 ప్రభాతవార్త :** చిన్నారికి మూడేళ్లు వస్తే చాలు తల్లిదండ్రులు నర్సరీ చదవుకు పంపిస్తున్నారు. అంగ్లంలో మమ్మీ,డాడీ, ..ఏబీసీడిలు చదివితే చాలు మురిసిపోతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో జ్ఞానజ్యోతి కార్యక్రమం ద్వారా పిల్లలకు ఆంగ్ల అక్షరాలు నేర్పించే క్రతువు మొదలైవనుంది. ప్రీస్కూల్ బాలలకు ఆంగ్ల అక్షరాలు,పదాలు నేర్పేలా సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. వారు పిల్లలకు డిజిటల్ పాఠాలు చెప్పనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలు ఆంగ్ల పదాలు స్పష్టంగా పలికేలా నేర్పంచనున్నారు. తెలుగుతోపాటు ఆంగ్లంపై చిన్నారులు పట్టు సాధించేలా పాఠాలు బోదించనున్నారు.ఆమేరకు కోట సీడిపివో, మునికుమారి, సూపర్ కవితలు ఇటివల తిరుపతి,నాయుడుపేటల్లో శిక్షణ ఇచ్చారు.పోటీ ప్రపంచానికి తగ్గట్లుగా డిజిటల్ తెరలపై అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు బోధన చేయనున్నారు. డిజటల్ సామాగ్రిని ప్రభుత్వం సమకూర్చనుంది. బాలల సంపూర్ణ వికాసానికి దోహదం చేసేలా కరికులమ్ రూపొందించారు. కృత్యాలతో అభ్యసన తరగతులు నిర్వహించనున్నారు. చిన్నారుల్లో వైవిధ్యాన్ని గుర్తించి ప్రోత్సహించనున్నారు.జ్ఞానజ్యోతి అమల్లో తల్లదండ్రులు భాగస్వామ్యాన్ని కీలకం చేశారు.

## నెల్లూరులో బ్రిడ్జిపై నుండి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైం, జూలై 12, ప్రభాతవార్త :** నెల్లూరు పట్టణంలో విషాద ఘటన చోటుచేసుకుంది. నేషనల్ హైవేపై ఉన్న పెన్నా వంతెన, ప్రశాంతి నగర్ వైపు మూడవ పిల్లర్ వద్ద ఆదివారం తెల్లవారు జామున 30 35 ఏళ్ళ వయస్సు గల గుర్తు తెలియని పురుషుడు ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు, అతను మానసిక స్థితి సరిగా లేని వ్యక్తిగా అనుమానిస్తున్నారు. చాలా రోజులుగా స్నానం చేయలేదు, చేతి గోర్లు పెరిగి ఉన్నట్లు గుర్తించారు. మృతుడు నలుపు నిక్కరు, ఎడమ చేయి విరిగి ఉండి, కుడి చేతిపై శివుని బొమ్మ, చక్రం, దిన్ అనే పచ్చబొట్లు, ఎడమ చేతిపై 3 నక్షత్రాల పచ్చబొట్టు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వివరాలకు సరిపడే వ్యక్తి ఎవరైనా కనిపించకుండా పోయి ఉంటే నవాబుపేట పోలీస్ స్టేషన్ ఎస్సై 9440796310, సీఐ 9440796306 నెంబర్లలో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## రావులకొల్లులో ఉచిత ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన "కంచి"



**ఆత్మకూరు,జులై12,ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని రావులకొల్లు గ్రామంలో ఆదివారం శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచిపరమేశ్వరరెడ్డి , ఆయన సతీమణి జయమ్మల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆర్ఒ ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈసందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఈగ్రామం తన సతీమణి జయమ్మ స్వగ్రామమని, ఈగ్రామంలో ప్లాంట్ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈప్లాంట్ ద్వారా గ్రామస్తులకు ఉచితంగా మంచినీటిని అందిస్తున్నామన్నారు. ప్లాంట్ నిర్వహణా ఖర్చులు తానే భరిస్తానన్నారు. ప్లాంట్ ప్రారంభంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరంగ్రామంలోని ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులు కంచి పరమే శ్వరరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు గంధ మహోత్సవం విస్తృత ఏర్పాట్లు



**ఉదయగిరి, జులై 12, ప్రభాతవార్త :** ఉదయగిరిలోని శ్రీశ్రీశ్రీ అబ్దుల్ ఖాదర్ ఖాన్ సావలి 221వ గంధ మహోత్సవం ఆదివారం ప్రారంభమైంది. గంధ మహోత్సవానికి దర్గా కమిటీ విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ గంధ మహోత్సవానికి పరిసర ప్రాంతాల భక్తులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ప్రతి ఏడాది రావడం ఆనవాయితీగా వస్తుంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం నిర్వాహకులు ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తారు. విద్యుత్ దీపాల అలంకరణలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కులమతాలకు అతీతంగా ఈ గంధ మహోత్సవంలో ఈ ప్రాంత ప్రజలందరూ పాల్గొనడం విశేషం. మత సామరస్యానికి ప్రతీకగా ఇగంధ మహోత్సవం అని ఈ ప్రాంత ప్రజలు పేర్కొంటారు. ఆదివారం రాత్రి హక్కుదారులచే సందల్ మాలీ, 13వ తేదీ సోమవారం రాత్రి 8 గంటలకు అన్న ప్రసాద సహపంక్తి భోజనాలు రాత్రి 10 గంటలకు సినీ ఆర్కెస్ట్రా, తెల్లవారుజామున 2.30 నిమిషాలకు నూరుల్లాసా వారి నివాసం నుండి గంధం బయలుదేరి 5గంటలకు దర్గా షరీఫ్ చేరుతుంది. చదివింపుల అనంతరం ప్రసాదం భక్తులకు అందజేయడం జరుగుతుంది. 14వ తేదీ మంగళవారం సాయం త్రం 6.30 గంటలకు దీపారాధన కార్యక్రమం, రాత్రి 10 గంటలకు గొప్ప ఖవాలి పోటీ నిర్వహించబడుతుంది. 15వ తేదీ ఉదయం 7గంటలకు తహలీల్ ఫతేహ జరుగుతుందని భక్తులు విచ్చేసి గంధ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు మన్సూర్ రోజ్దార్ తెలిపారు.

## వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షునిగా శ్రీనివాసులు

**ఉదయగిరి, జులై 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ (వినియోగదారుల హక్కుల సంఘం) మండల అధ్యక్షునిగా సంజురాజుపల్లి గ్రామానికి చెందిన ఓంకారం శ్రీనివాసులు నియమితులయ్యారు. నియామక పత్రం అందుకున్న శ్రీనివాసులు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు పరిరక్షణకు కట్టుబడి ఉంటారని, ఎవరైనా వ్యాపారస్తులు వినియోగదారులను మోసం చేస్తే తనను సంప్రదించాలని కోరారు. వినియోగదారుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని నిర్ణీత ధరల కంటే అధిక ధరలు వసూళ్లు చేసిన, నాసిరకం వస్తువులు విక్రయించిన చట్టపర చర్యలు తీసుకున్నందుకు వెనుకాడమని వినియోగదారుల చట్టాలను ప్రజలకు తెలియజేసేందుకు త్వరలోనే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఎవరైనా న్యాయ సహాయం కావల్సి వస్తే 9550716302 అనే నంబర్‌ను సంప్రదించాలని 24 గంటలు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు.



## సర్వర్ సమస్యతో వినియోగదారులకు ఇక్కట్లు

**బిట్రగుంట జులై 12 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా రేషన్ దుకాణాలలో ఈపాస్ మిషన్ ల సర్వర్ పనిచేయ కపోవడం తో ఆదివారం సాయంత్రం వినియోగదారులు తీవ్ర ఇక్కట్లకు గురి అయ్యారు. మరో మూడు రోజుల్లో రేషన్ పంపిణి ముగుస్తు ండట ంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆది వారం అందరు ఇండ్ల వద్ద ఉండి సరుకులు తెచ్చుకొనేందుకు దుకాణాల దగ్గరకు వెళ్లడంతో వారు వెనుతిరిగిరావాల్సి వచ్చింది. ఈ వారంలో ఈ పరిస్థితి తలెత్తడం ఇది రెండో సారి ఇకనైనా అధికారులు వినియోగదారులకు ఎదురు అయ్యే ఈ సమస్య ను పరిష్కరించాలని కోరుతున్నారు




## ఓటరు జాబితా సవరణకు ఊపు

**– 88.65 డిజిటైజేషన్ పూర్తి – తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి**

**కొడవలూరు, జూలై 12 ప్రభాతవార్త:** మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ వేగంగా కొనసాగుతోందని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి తెలిపారు. మండలంలోని మొత్తం 41,244 మంది ఓటర్లకు సంబంధించి 36,563 ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటైజ్ చేయడంతో 88.65 శాతం పురోగతి నమోదైందన్నారు. ఆదివారం ఒక్కరోజే 406 ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటైజ్ చేసినట్లు తెలిపారు. మొత్తం 55 మంది బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో ప్రక్రియను వేగవంతం చేస్తున్నారని చెప్పారు.సూపర్‌వైజర్ల వారీగా ఏవీడీ రామప్రసాద్ పరిధిలో 146, పీ. రామ్ హరీష్ పరిధిలో 81, ఆర్. అశ్విన్ పరిధిలో 77, కె.మస్తాన్‌బాబు పరిధిలో 53, ఎం.రామగాయత్రి పరిధిలో 49 ఫారాల డిజిటైజేషన్ ఆదివారం పూర్తయిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేసేందుకు అధికారులు, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో చర్యలు కొనసాగిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు.



## గండిపాలెంలో చోరీ.. నగదు, బంగారం అపహరణ



**ఉదయగిరి, జులై 12, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం గ్రామంలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో దుండగులు చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఒంటరిగా నివసిస్తున్న కోమటి ఆదిలక్ష్మీ ఈనెల మూడవ తేదీ హైదరాబాద్‌కు వెళ్లారు. ఆమె వెళ్లిన సమయంలో ఘటన జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నగదు, బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఉదయగిరి ఎస్సై బి.మహేంద్ర నిందితులను త్వరలోనే పట్టుకుని చోరీ సొత్తు రికవరీ చేస్తామని తెలపారు. వివిధ పనులపై బయట ప్రదేశాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇంట్లో నగదు బంగారం ఎట్టి పరిస్థితుల్లో ఉంచుకోకూడదని పోలీసులకు సమాచారం అందిస్తే తగు భద్రత చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని ఆయన అన్నారు. మండలంలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఆధారం కోల్పోయిన పిల్లలకు నిత్యవసర వస్తువులు పంపిణీ




**కావలి, జులై 12 ప్రభాతవార్త :** కావలి తుఫాన్ నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఉన్న పిల్లలకు నిత్యవసర వస్తువులు బియ్యం, పిల్లల పేర్లపై నెల నెలా పోస్టాఫీసులో నగదు జమ చేస్తున్న పాస్‌పుస్తకాలను ఆదివారం అందజేశారు. సంస్థ అధినేత లిఖిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఏరియా ఆసుపత్రి వైద్యులు ఆర్‌వి.హరిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు,జి.కళ్యాణి ఉపాధ్యాయులు సరస్వతి, దివ్యలు పాల్గొని మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సాయం చేస్తున్న దాతలకు, అండగా నిలబడిన సంస్థకు మంచిపేరు తీసుకుని వచ్చి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. లిఖిత మాట్లాడుతూ తమ సంస్థచే ఎటువంటి ఆధారం లేని విద్యార్థులను దాతల సహకారంతో దత్తత తీసుకొని వారి సంరక్షకుల వద్దనే ఉండి వారి జీవనానికి అవసరమైన నిత్యవసర వస్తువులు, బియ్యం అందజేస్తున్నామని తెలిపారు. వారి చదువుల కోసం పిల్లల అకౌంట్లలో నగదు జమ చేస్తూ ఉన్నామని తెలిపారు. ఈ సందర్బంగ పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అథిదులకు సంస్థచే సత్కారం చేయడం జరిగింది.

## పట్నంలో ఉంటాం.. ఊళ్లో ఓటేస్తాం

**కోట, జూలై 12 ప్రభాతవార్త :** రెండుచోట్లా ఓటు హక్కు.. వలస కార్మికులు, మృతులు.. డూప్లికేట్.. ఇలా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. కోట మండలంలో 42,500 మందికి ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారాలను అధికారులు అందజేశారు. వాటన్నింటినీ తిరిగి డిజిటలైజేషన్ చేయాల్సి ఉంది. పట్టణాల్లో చాలామంది ఓటర్లు ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి ఇవ్వడం లేదు. వీరు గ్రామాల నుంచి వచ్చి స్థిరపడిన వారు. తమ సొంతూళ్లోనే ఎన్యూమరేషన్ పత్రాలిచ్చారు. కోట మండలంలోని ఉచ్చువారిపాలెం, జరుగుమల్లి, విద్యానగర్, గూడలి, ఉత్తమనెల్లూరు గ్రామాలకు చెందిన పలువురు వ్యాపారులు, ఉద్యోగులు చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఉంటున్నారు. కానీ ఓటు మాత్రం స్వగ్రామాల్లోనే నమోదు చేసుకుంటున్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఆదివారం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాన్ని అధికారులు నిర్వహించారు. పలువురు ఓటర్లు వచ్చి అధికారులకు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు. ఎన్యూమరేషన్ పత్రాలను ఒకేసారి ఇవ్వడం వలన డిజిటలైజేషన్ చేయాల్సి రావడంతో బిఎల్ఓలపై భారం పడింది.

## గాయని జానకి మృతి పట్ల సంతాపం

**కావలి, జులై 12 ప్రభాతవార్త :** ప్రముఖ గాయని ఎస్.జానకి మృతి పట్ల చింతిస్తూ శ్రీ సీతారామసమితి కావలి అధ్యక్షులు శ్రీదర్ ఉపాధ్య ఓఉలు ఏ.వల్లినాథ్ ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దక్షిణ కోకిల, గాన కోకిల బిరుదలతో విశేష గుర్తింపు పొందిన మైసూర్‌లోని వైద్యశాలలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారన్నారు. ఆమె 1938 ఏప్రిల్ 23న గుంటూరుజిల్లా బాపట్ల మండలం, పల్లపట్లగ్రామంలో జన్మించారు. ఈమె మృతి దక్షణ భారత సంగీత ప్రపంచానికి తీరనిలోటు అని తెలిపారు. ఆమెకు ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆమె మృతికి సంతాపం తెలియజేయ డం జరిగిందన్నారు.



## గుళికల మాత్రలు తిని వ్యక్తి మృతి

**కావలి, జులై 12 ప్రభాతవార్త :** కావలి మండలం చెన్నయ్యపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పొట్లూరి సింహాద్రి(67) గుళికల మాత్రలు తిని మృతి చెందడం జరిగింది. రూరల్ పోలీసుల సమాచారం మేరకు వివరాలి లావున్నాయి. మృతుడు సింహాద్రికి సుమారు 10ఏళ్ళగా అనారోగ్య సమస్యతో బాదపడుతూ ఉండేవా డని ఇటీవల ఆనారోగ్యసమస్య ఎక్కువైంది .దీనికి తోడు భార్య కూలిపనులు చేసుకొంటూ జీవనం పొందేవారు. ఇది భరించలేని సింహాద్రి మనస్తాపంకు గురై ఇంటిలో ఎవరూ లేని సమయంలో శనివారం గుళికలు మాత్రలు తిని ఆపస్మారక స్థితికి చేరుకొని మృతి చెందినట్లు భార్య ఆదిలక్ష్మమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## జానకి మరణం సంగీత ప్రపంచానికి తీరనిలోటు



**కావలి, జులై 12 ప్రభాతవార్త :** పగలే వెన్నెల కురిపించి, వెలుగుతూ ఉంటాను నీ దివ్వెగా అని మాటిచ్చి తరలిపోయిన సుమదుర గాయని జానికి మరణం సంగీత ప్రపంచానికి తీరలి లటు అని కావలి ఉమెన్ పోర్స్ సభ్యులు జి.శారద, లావణ్య, కవిత, పార్వతి శంకర్, పాతిమ, సుహాసినిలు పేర్కొన్నారు. ఈ సందర్బంగా జానకి మృతికి వారు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో వేలాది పాటలు పిలల్ల నుంచి వృద్దుల వరకు అలరింపచేశారన్నారు. ఆమె పాడిన పాటలు మధురంగా వినసొంపుగా ఉంటాయని కొనియాడారు. సంగీత ప్రపంచంలో ఆరని దీపమని తెలిపారు. యాభైవేల పాటలుపాడిన ఆమె బౌతికంగా దూరమైనా మనకు పాట లరూపంలో ఉంటారన్నారు. బాలసుబ్రమణ్యం లాంటి వారిని సీని పరిశ్రమకు పరిచయం చేసిన ఆమె శ్రోతలకు వీనుల విందును అందింప చేశారన్నారు. ఆమె పాడుతా తీయగా కార్యక్రమం ద్వారా ఎందరో బావిగాయకులను అందించిన ఘనత వారందరికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా వేదిక్ యూనివర్సిటీ వార్షికోత్సవం




**తిరుపతి విద్య జూలై 12 ప్రభాత వార్త**

శ్రీ వేంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ 21వ వ్యవస్థాపన దినోత్సవ వేడుకలు ఆదివారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక, వైదిక సంప్రదాయాల నడుమ ఘనంగా నిర్వహించారు. లోకక్షేమ సంకల్పంతో వైఖానస ఆగమ శాస్త్రోక్త విధానంలో శ్రీ లక్ష్మీ నారాయణ హోమం నిర్వహించగా, అనంతరం సుమారు 400 మంది విద్యార్థులు ఆరు వేదశాఖలకు చెందిన వేదమంత్రాలతో వేదపారాయణం, విష్ణు సహస్రనామం, దేవతా స్తోత్రాల పారాయణం చేశారు. ఉదయం జరిగిన సభకు ఉపకులపతి ఆచార్య ప్రొఫెసర్ రాణి సదాశివమూర్తి అధ్యక్షత వహించి, గత విద్యా సంవత్సరంలో విశ్వవిద్యాలయం సాధించిన పురోగతిని వివరించారు. పట్టభద్రులైన 90 మంది విద్యార్థులకు దేశంలోని ప్రముఖ వేద పాఠశాలలు, దేవాలయాల్లో ఉద్యోగాలు లభించడం విశ్వవిద్యాలయ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం-2020కు అనుగుణంగా పరిశోధనలు, నూతన విద్యా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. టీటీడీ ప్రోత్సాహంతో స్థాపించబడిన ఈ విశ్వవిద్యాలయం 20 సంవత్సరాలు పూర్తి చేసుకుని 21వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని, ఇప్పటివరకు 1,816 మంది యూజీ, 1,510 మంది పీజీ, 53 మంది పీహెచ్‌డీ పట్టభద్రులను తీర్చిదిద్దినట్లు వెల్లడించారు. త్వరలో వేదోత్సవం పేరుతో జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సామ సౌరభం, సేవధి, సంస్కృత సంభాషణ చంద్రిక గ్రంథాలను ఆవిష్కరించి, వేద విద్యార్థులకు ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథి సీహెచ్. వెంకటేశ్వర ప్రసాద్ వేద పరిరక్షణలో విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. బలభద్ర ఉపాధ్యాయ, ఫైనాన్స్ ఆఫీసర్ డా. గంజాం రామకృష్ణ, డీన్ డా. ఎ.వి. రాధేశ్యాం, సంచాలకులు డా. పి. నీలకంఠం, అధ్యాపకులు, సిబ్బంది, సుమారు 430 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## పోలీసుల అదుపులో 14 మంది పేకాటరాయుళ్ళు

**చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కటకటాలే : సిఐ**

**చంద్రగిరి, జూలై 12 ప్రభాతవార్త:**

చంద్రగిరి పోలీసుల దాడుల్లో 14 మంది పేకాట రాయుళ్ళు పట్టుబడ్డారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు.. డిఎస్పీ ప్రసాద్ పర్యవేక్షణలో సిఐ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐలు రవిప్రకాష్ రెడ్డి, అరుణాచలం తమ సిబ్బందితో కలసి ఆదివారం పేకాట స్థావరంపై మెరుపుదాడులు నిర్వహించారు. మండల పరిధిలోని పుల్లయ్యగారిపల్లి జగనన్న కాలనీ వెనుక భాగంలోని చెరువు వద్ద కొంత మంది పేకాడుతున్నట్లు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 14 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.31,480/-లు నగదు, 6 ద్విచక్ర వాహనాలు, పేకాట సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ సురేష్‌కుమార్ మాట్లాడుతూ పేకాటరాయుళ్ళపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కటకటాలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి చట్టవిరుద్ధమైన చర్యలకు దూరంగా వుండాలనీ, మీకు తెలిసి ఇటువంటి కార్యకలాపలు ఎక్కడైన జరుగుతున్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## అట్టహాసంగా గల్ల ఫౌండేషన్‌చే క్రికెట్ టోర్నమెంట్



**తిరుపతి హెల్త్, జూలై 12, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఫర్ ది బిల్డ్ 2026 - 27 ఆదివారం ఎన్టీఆర్ క్రికెట్ స్టేడియం గొల్లవాయిని గుంట తిరుపతి నందు గల్ల ఫౌండేషన్ తిరుపతి వారి ఆధ్వర్యంలో అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి గారి పేరుపైన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారికి డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ఈ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ బాబు, అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి, జేసి ఒడిసి సెక్రటరీ ముని లక్ష్మి, బిగ్ బాస్ 9 విన్నర్ కళ్యాణ్ పగడాల పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే

**వడమాలపేట, జూలై 12 ప్రభాతవార్త:**



గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అన్నారు. ఆదివారం రూ.77 లక్షలతో నిర్మించిన ఎనమలపాళెం-తిరుమణ్యం రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని ఓబీఆర్ కండ్రిగ, వడమాలపేట, ఆది ఆంధ్రవాడల్లో మాతమ్మ పొంగళ్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు సుబ్రహ్మణ్యంరెడ్డి, ధనంజయలునాయుడు, దాముయాదవ్, శివరాయల్, రాజేష్, గురవయ్య, వివేకానంద, సురేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం

**డిఎంఅండ్‌హెచ్‌ఓ బాలకృష్ణ నాయక్**



**రామచంద్రాపురం, జూలై 12 ప్రభాతవార్త:**

ప్రభుత్వ వైద్యశాలల్లో నిపుణులైన వైద్యులచే మెరుగైన వైద్యం లభిస్తుందని డిఎంఅండ్‌హెచ్‌ఓ బాలకృష్ణ నాయక్ అన్నారు. ఆదివారం రాయలచెరువు గ్రామంలో ఏపి బిసి సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో రుయా వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలకు ప్రభుత్వ వైద్యులు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పొట్టేళ్ళ గిరిదర్ యాదవ్ ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లోకయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు పంచవటి జ్యోతి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి నాగేంద్ర, బిసి నాయకులు మాదాసు మురగయ్య, మాదాసు మాదవయ్య, నాదముని యాదవ్, ప్రసాద్ యాదవ్, రాచపల్లి వెంకటముని, వైద్య బృందం పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ లీకేజీ

**పుత్తూరు రూరల్, జూలై 12 ప్రభాతవార్త:**



పుత్తూరు పట్టణం కార్వేటినగరం రోడ్డు మండపం సమీపంలో తాగునీటి పైపులైన్ మరమ్మతులకు గురైంది, తాగునీటిలో మురుగు కాలువ నీళ్లు కలసిపోవడంతో రోడ్డుపై ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో ద్విచక్రవాహన దారులు పాదాచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అలాగే రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు షాపుల వారు ఆ మురుగునీటిలోనే పెట్టుకుని వ్యాపారం సాగిస్తున్నారు. దీంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## దుస్థితిలో గంగమాంబాపురం-ఆలపాకుకండ్రిగ రోడ్డు

**విజయపురం, జూలై 12 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గంగమాంబాపురం నుంచి ఆలపాకం కండ్రిగ బస్సు షెల్టర్ వరకు గల తారు రోడ్డు





పూర్తిగా కంకర తేలిపోయి అడుగుకో గుంత గజానికొక గొయ్యి లాగా తయారైందని పలు గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. వర్షం పడినప్పుడు గుంతల్లో నీరు చేరడంతో ఎక్కడ గుంత ఉందో తెలియడం లేదని, సాధారణ ప్రజలే కాక వాహనాలు నడపడం కష్టంగా మారిందని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ఈ రోడ్డుపై తరచూ వెళ్లాల్సిన వాహనాలు పరమతలకు గురవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ధర్మరాజు సహిత ద్రౌపది అమ్మవారికి ఎంఎల్ఏ పట్టువస్త్రాలు



**రామచంద్రాపురం, జూలై 12 ప్రభాతవార్త:**

సి.రామాపురంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాలను పురస్కరించుకుని ఎంఎల్ఏ పులివర్తి నాని ఆదివారం ధర్మరాజు సహిత ద్రౌపది అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు మహాభారత ఉత్సవ నిర్వహకులు మేళతాళాలు, మంగళవాయిధ్యాలు, భాణాసంఛా పేల్చుతూ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కమ్మకండ్రిగ గ్రామానికి చేరుకుని లెనిన్ సినిమా దర్శకుడు అబ్బూరి మురళీకిషోర్‌ను దుశ్శాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు, టిడిపి నాయకులు కొట్టే నరశింహారెడ్డి, మునిరామిరెడ్డి, వసంత నాయుడు, సోము, ప్రసాద్, జగదీష్, చౌదరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న "అమర హాస్పిటల్ ఉచిత వైద్యశిబిరం"

**చంద్రగిరి, జూలై 12 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పనపాకం పంచాయతీ, అరిగెలవారిపల్లిలో ఈ నెల 14 మంగళవారం తిరుపతికి చెందిన ప్రముఖ కార్పోరేట్ హాస్పిటల్ "అమర హాస్పిటల్" వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. అరిగెలవారిపల్లిలోని శ్రీకృష్ణ మందిరం వద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. గ్రామానికి చెందిన మణి యాదవ్, పానేటి చంగల్రాయులు ప్రత్యేక చొరవతో ఈ మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ప్రజలు ఈ వైద్య శిబిరానికి హాజరై మీ ఆరోగ్య సమస్యలకు పరీక్షలు చేయించుకుని తగిన మందులు వినియోగించి స్వస్థత పొందాలని కోరుతున్నారు.

## బీజేపీ మండల స్థాయి సమావేశం విజయవంతం

**వరదయ్యపాలెం, జూలై 12, ప్రభాతవార్త**




బీజేపీ వరదయ్యపాలెం మండల అధ్యక్షులు కె. దిలీప్ రాయల్ అధ్యక్షతన మండల స్థాయి ముఖ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యాచరణ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చించారు. సర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలింగ్ బూత్‌లో బిఎల్‌ఓ2లు తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వర్తించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని నిర్ణయించారు. గత సమావేశంలో తీసుకున్న తీర్మానాల అమలు, పురోగతిపై సమీక్ష నిర్వహించి, మిగిలిన కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మండలంలోని అన్ని మోర్చా కమిటీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి, పార్టీని గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. శక్తి కేంద్రాల విభజనతో పాటు ప్రతి శక్తి కేంద్రానికి ప్రముఖ్‌ల నియామకం చేపట్టి సంస్థాగత వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మన్ కి బాత్" కార్యక్రమాన్ని ప్రతి బూత్ స్థాయిలో నిర్వహించి, కార్యకర్తలు, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే "జనతా వారధి" కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించే విధానంపై చర్చించారు. మన ఊరు - మన జెండా కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా, మాజీ కార్యదర్శి, సిద్దులయ్య, రాష్ట్ర మహిళా మోర్చా, మాజీ ఉపాధ్యక్షురాలు, శుభ రత్నమ్మ, సీనియర్ నాయకులు, భాస్కర్ రెడ్డి, ధనంజయ నాయుడు, ఓబీసీ మోర్చా, కమ్యూనిటీ ఇంచార్జ్, వాసు రెడ్డి, జిల్లా యువ మోర్చా, ఉపాధ్యక్షులు, అన్వేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు, యేసు, గుత్తి త్యాగరాజు, మైనార్టీ మోర్చా, అధ్యక్షులు, కుమార్, జనరల్ సెక్రెటరీ, సూర్య, నాయకులు బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సత్యవేడు, జూలై 12 ప్రభాతవార్త:**




స్నేహ బంధాన్ని పునరుద్ధరించుకునే వేదిక పూర్వ విద్యార్థుల సమ్మేళమని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరుగుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం చినబాబు అన్నారు. ఆదివారం మదనంబేడు ప్రభుత్వ పాఠశాలలో ఒక అపూర్వమైన ఘట్టం ఆవిష్కృతమైంది. 2007 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థులు అందరూ ఒక వేదికపైకి వచ్చి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో మహిళలు తీర్చిదిద్ది పచ్చని తోరణాలు కట్టారు. ఈ నేపథ్యంలో చదువు చెప్పిన అప్పటి గురువులు ఉపాధ్యాయులు హరినాథ్, చినబాబు, రాధాకృష్ణ, వల్లి, లత, గిరి, వడివేలు, హేమలత, విక్రమ్ తదితరులు వేదిక వద్దకు చేరుకోగానే వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులకు శాలువ కప్పి ఘనంగా సత్కరించి బహుమతులు అందించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు మెమెంటో అందించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం సాయంత్రం 4 గంటల వరకు అట్టహాసంగా కొనసాగింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

## నూకతోటి రాజేష్ నివాళులు



**నాగలాపురం, జూలై 12 ప్రభాతవార్త:**

నాగలాపురం వెస్ట్‌కు చెందిన వైసీపీ నాయకుడు వినోద్‌కుమార్ అమ్మ రైనా నాగభూషణమ్మ అనారోగ్యంతో కొద్ది రోజులుగా బాధపడుతూ శనివారం రాత్రి తుదిశ్వాస విడిచింది. విషయం తెలుసుకున్న సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ నాగలాపురంకు చేరుకుని నాగభూషణమ్మ మృతదేహానికి పూలమాల వేసి వినోద్‌కుమార్‌ని పరామర్శించారు. ఆయనతో పాటు సర్పంచ్ చిన్నదొరై, ఎంపీపీ శ్యామన్, దేశప్పన్, అజిత్, అర్పుదం, నేతాజీ, సంపత్, నాగలాపురం మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సురుటుపల్లిలో నందీశ్వరునికి వైభవంగా ప్రదోష పూజలు



**నాగలాపురం, జూలై 12 ప్రభాతవార్త:**

నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ పల్లికొండేశ్వర దేవస్థానంలో ఆదివారం సాయంత్రం నందీశ్వరునికి వైభవంగా ప్రదోష పూజలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఈ ప్రత్యేక పూజల్లో పక్క రాష్ట్రం తమిళనాడుతో పాటు వివిధ ప్రాంతాలు, సమీప గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు నందీశ్వరునికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. దీప, ధూప, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ పద్మనాభరాజు, ఆలయ కార్య నిర్వహణ అధికారిణి పి.లత, ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కలకలలాడింది.

# పేరూరులో ఘనంగా మహాభారత మహోత్సవ ముగింపు

## -పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని






**తిరుపతిరూరల్,జూలై 12 ప్రభాతవార్త:**

తిరుపతిరూరల్ మండలం పేరూరు గ్రామంలోని శ్రీకృష్ణ ద్రౌపది ధర్మరాజులస్వామి ఆలయంలో మహాభారత మహోత్సవం ఘనంగా ముగిసింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరై, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా ప్రతి ఏడాది మహాభారతం నిర్వహించడం గ్రామానికి గర్వకారణమని తెలిపారు. అలానే గత 25 సంవత్సరాలుగా మహాభారత మహోత్సవం చివరిరోజున పొట్టిరెడ్డి ముకుందరెడ్డి నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని అభినందించారు. మహాభారతంలో చివరి ఘట్టమైన దుర్యోధన వధ కార్యక్రమానికి స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు మన జీవన విధానానికి మార్గదర్శకాలని, సమాజంలో ఎలా నడుచుకోవాలో తెలియజేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం దేవాలయ అభివృద్ధికి అవసరమైన అంశాలను తెలియజేయాలని గ్రామ పెద్దలను కోరుతూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, పేరూరు టిడిపి అధ్యక్షుడు నాగూరు శ్రీనివాసులు, సి.మల్లవరం టిడిపి అధ్యక్షుడు మనోహర చౌదరి, స్థానిక యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

